
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 331 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం మార్చి 09, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



- ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ పాలన వచ్చింది
- అన్నగా మాటిస్తున్నా.. కోటీశ్వరులను చేస్తా
- అన్ని రంగాల్లో మహిళలు సాధికారత సాధించేలా పనులు అప్పగింత
- మహిళా శక్తి సభలో సిఎం రేంవత్ రెడ్డి

## మహిళాశక్తితో రాష్ట్రానికి
# చంద్రగ్రహణం వీడింది

**హైదరాబాద్,మార్చి 08(తెలుగు వెలుగు):** ఆడబి డ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయిందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు. 'ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోందని అన్నారు.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయించాం. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదని అన్నారు.. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం అని వివరించారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం. ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులు అవుతున్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ

వివరాలు 2లో

# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

- గడ్కరీతో ఇప్పటికే దీనిపై చర్చించాం
- రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం
- ఆరాంఘర నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు
- త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, 08(తెలుగు వెలుగు):** రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా



సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తారని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు

వివరాలు 2లో

## కుటుంబ వ్యవస్థను నడిపించడలో
# మహిళ పాత్ర కీలకం

### మహిళా లోకానికి కేసీఆర్ శుభాకాంక్షలు

**హైదరాబాద్, 08(తెలుగు వెలుగు):** కుటుంబ వ్యవస్థను ముందుకు నడిపించడంలో మహిళల పాత్ర ఎంతోకీలకమని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళలకు తెలిపారు. స్త్రీశక్తిని కొనియాడారు. దేశ సంపదను సృష్టించడంలో పౌరులుగా వారి పాత్ర గొప్పదన్నారు. ఎన్నో కష్టాలను అధిగమిస్తూ పురుషుడితో సమానంగా నేటి సమాజంలో స్త్రీ పోశిస్తున్న పాత్ర అమోఘమని తెలిపారు. అవకాశాలిస్తే అబల సబలగా నిరూపించుకుంటుందన్నారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్ర మహిళాభ్యున్నతికోసం అమలు చేసిన పలు కార్యక్రమాలు వారి సాధికారతకు దోహదం చేయాశయని కేసీఆర్ గుర్తుచేశారు. మహిళల ఆరోగ్యం, సంరక్షణ, సంక్షేమం తో పాటు పలు కీలక అభివృద్ధి పథకాలల్లో మహిళకే ప్రాధాన్యత



నిచ్చామన్నారు. వారి కేంద్రంగానే పథకాలను అమలు చేశామని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రగతిలో మహిళలను నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం భాగస్వామ్యం చేసిందన్నారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మహిళాసాధికారతకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. వారిని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు.



### కరీంనగర్-తిరుపతి మధ్య రోజూ
# రైలు నడపండి

### - రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మంత్రి పొన్నం లేఖ

**హైదరాబాద్,మార్చి 08(తెలుగు వెలుగు):** తిరుమల శ్రీవారి దర్శనానికి ఉత్తర తెలంగాణ నుంచి భారీగా భక్తులు వెళ్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తిరుపతి వెళ్ళ వారి ప్రయాణికుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్యం రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు

వివరాలు 2లో

# అఖిల పక్షానికి రెండు పార్టీల డుమ్మా

- రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలిపోయింది
- కావాలనే హాజరు కాలేందంటున్న కాంగ్రెస్
- రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం

**హైదరాబాద్, 08(తెలుగు వెలుగు):** కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమెంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడేందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్‌ఎస్ ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ రెండుపార్టీలను ఇరుకున పెట్టేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది. అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య



లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బిజెపి,

వివరాలు 2లో

# మహిళలంటే సమాజంలో చిన్నచూపు

- సెకండ్‌గ్రేడ్ వర్కర్స్‌లా ట్రీట్‌మెంట్
- రన్‌ఫర్ యాక్షన్ ప్రారంభించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్,మార్చి 08(తెలుగు వెలుగు):** పురుషులు, మహిళలు అందరికీ సమానత్వం ఉండాలని, మహిళలు అంటే ప్రతి ఒక్కరిలో గౌరవం ఉండాలని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నగర పోలీసు ఆధ్వర్యంలో రన్ ఫర్ యాక్షన్ 2కె/ 5కె రన్-2025 కార్యక్రమంను మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు.

వివరాలు 2లో

# హామీల్లో కోతలు.. రైతులపై వంచన ఒక్కటే రేవంత్‌కు తెలుసు

### మహిళలకు రూ. 2500 ఇస్తానని ఇప్పటికీ అతీగతీ లేదు : హరీశ్‌రావు



**హైదరాబాద్,మార్చి 08(తెలుగు వెలుగు):** మహిళలను కోటీశ్వ రులను చేస్తామని చెప్పి కోతలు కోసిన రేవంత్ రెడ్డి.. ఏడాదిన్నర పాలనలో మహిళలను చేసింది ఎడతెగని వంచనే అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు కోటీశ్వరులు కాదు.. అప్పులపాలయ్యే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది ఎడతెగని వేదనే. మహిళలను కోటీశ్వరులను కాదు, కనీసం లక్షాదికారులుగా చెయ్యని చేతగాని సర్కారు మీది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఏడాదిన్నర పాలనలో మహిళలకు ఏం చేసారని నేడు వేడుకలు నిర్వహిస్తున్నారు అని సీఎంని ప్రశ్నించారు. ఏటా 20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారు. చేసింది

వివరాలు 2లో



# వరగంల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఎస్ఆర్ఎస్‌పి కాలువల పడ్డ కారు
- ప్రమాదంలో తండ్రీ, కుమారుడు, కుమార్తె మృతి
- బతికి బయటపడ్డ భార్య

ఆదివారం, 09 మార్చి 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## కరీంనగర్-తిరుపతి మధ్య రోజూ రైలు నడపండి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు ఆయనకు లేఖ రాశారు. కరీంనగర్ నుంచి తిరుపతి రైలు (12762) (ఆది ,గురు) ,తిరుపతి నుంచి కరీంనగర్ (12761)(బుధ,శని) రైలు ప్రస్తుతం వారానికి రెండు సార్లు మాత్రమే నడుస్తుంది. ఈ రైలును తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్ళడానికి సులభతరంగా ఉంటుందని యూపీఏ ప్రభుత్వంలో ప్రారంభించడం జరిగింది. తరువాత ఈ రైలుని ప్రతిరోజూ నడిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గత 10 సంవత్సరాలుగా రైల్వే శాఖ మంత్రిగా మీకు , స్థానిక ఎంపీ బండి సంజయ్ కి విజ్ఞప్తి చేస్తున్నా. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతి రోజు రైలు నడిపేలా చర్యలు తీసుకోండని మంత్రి పొన్నం కోరారు .

## సీట్లు తగ్గుతాయన్నది దుష్ప్రచారం

- ఇందులో ప్రాంతీయ పార్టీల కుట్ర ఉంది
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

**నిజామాబాద్,మార్చి 08(తెలుగు వెలుగు):** డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గుతాయన్నది ఉత్త ప్రచారమని నిజామాబాద్ బిజెపి ధర్మపురి అరవింద్ కొట్టి పారేశారు. ఇది కావాలని చేస్తున్న దుష్ప్రచారం అన్నారు.కేవలం ప్రాంతీయ పార్టీల తప్పుడు ప్రచారమని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల సమిష్టి కృషితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఆల్ పార్టీల ఎంపీల సమావేశంలోనూ కాంగ్రెస్ రాజకీయం చేసిందని.. తమకు ప్రోటోకాల్ మేరకు ఆహ్వానం అందలేదని తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవమని తెలిసి కూడా అదే రోజు సమావేశం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ముందస్తు షెడ్యూల్ వల్లే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు వెళ్లలేదని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్‌కు దళితులపై ప్రేమ ఉంటే సీఎం కుర్చీ ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలతో బీసీ రిజర్వేషన్ చట్టం ఎలా చేస్తారని ప్రశ్నించారు. నిజామాబాద్‌లో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అడ్డుపుల్ల వేస్తున్నారని.. నవోదయ నిజామాబాద్ రూరల్‌లో వద్దని.. బోధన్‌లోని నిజాం సుగర్స్ భూమిలో ఏర్పాటు చేయాలనడం సిగ్గు చేటని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేతగాని దద్దమ్మలు అని.. వాళ్ల పని కూడా నేనే చేయాల్సి వస్తోందని ఘాటు విమర్శలు చేశారు. సర్కార్ బీజేపీ ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు.

## రాష్ట్రంలో మొదలైన విద్యుత్ కోతలు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్,మార్చి 08(తెలుగు వెలుగు):** రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిత్యం ఏదో ఒక చోట కరెంట్ కోతలు ఉంటూనే ఉన్నాయి. అదేదో నిమిషాల పాటు కాదు.. గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. ఈ కారణంగా అటు అన్నదాతలు, ఇటు పరిశ్రమల వారితో పాటు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంట్ కోతలపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా తీవ్రంగా స్పందించారు. ఈ రోజు హైదరాబాద్‌లో నేనుండే బండ్లగూడ ఏరియాలో రెండు గంటల్లో ఆరు (6) సార్లు కరెంటు పోయింది!! రేవంత్ గారు.. మీరు కోతలు-ఎగవేతల సీఎం కాకపోతే మరేంది? అని ప్రశ్నించారు. మీ పాలనంతా అంధకారమే అని సీఎం రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ఇక కేసీఆర్ పాలనలో 24 గంటల నిరంతర కరెంటుతో పదేండ్ల పాటు గుండెలపై చెయ్యేసుకొని కంటి నిండా నిద్రపోయిన రైతన్నకు.. కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది రేవంత్ సర్కార్. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే వ్యవస్థలన్నీ అస్తవ్యస్తం కావడంతో ఓవైపు భూగర్భ జలాలు అడుగంటి, మరోవైపు కరెంటు కోతలతో పంటలకు నీళ్లందక పచ్చని పొలాలు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం ఉండిపోయింది. కడుపుమండి అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు.

## నేపాల్‌ను తాకిన మూడు భూకంపాలు

**నేపాల్,మార్చి 08(తెలుగు వెలుగు):** నేపాల్‌ని మూడు భూకంపాలు శనివారం మధ్యాహ్నం తాకాయి. టిబెట్ సరిహద్దులోని నేపాల్ తూర్పు ప్రాంతాన్ని ఓ తీవ్ర భూకంపం తాకింది. ఆ తరువాత పశ్చిమ నేపాల్ ప్రాంతాన్ని రెండు తీవ్రత తక్కువ ఉన్న భూకం పాలు తాకాయి అని అధికారులు తెలిపారు. కాగా ఈ మూడు భూకంపాల వల్ల ఎలాంటి ప్రాణ హానీ సంభవించలేదని కూడా వారు స్పష్టం చేశారు.



మధ్యాహ్నం 2.35కు 5.9 తీవ్రత భూకంపం రిక్టర్‌స్కేలుపై రికార్డు అయింది. కాగా భూకంప కేంద్రం టిబెట్‌లోని డింగే కౌంటీలో నమోదయింది. తూర్పు నేపాల్ లోని తాప్లెజంగ్ జిల్లా ఉత్తరాన 140 కిమీ. దూరంలో ఈ భూకంప కేంద్రం నమోదయిందని జాతీయ భూకంప పర్యవేక్షణ, పరిశోధన కేంద్రం(ఎన్ఈఎంఆర్సి) పేర్కొంది. డింగే కౌంటీ ని చైనా వాళ్లు డింగ్రీ కౌంటీ అని పిలుస్తుంటారు. నేపాల్ అత్యంత చురుకైన టెక్టోనిక్ జోన్లలో ఒకటి(భూకంప మండలాలు IV, Vలో ఉంది). ఇది భూకంపాల హానీ కలిగిస్తుంటుంది. ఏ సం.లోనైనా అనేక భూకంపాలకు ఇక్కడ ఆస్కారం ఉంటుంది.

## మహిళాశక్తితో రాష్ట్రానికి చంద్రగ్రహణం వీడింది

(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తున్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు. ఇందిరను అమ్మా అన్నారు.. ఎన్టీఆర్‌ను అన్నా అన్నారు.. నన్ను రేవంతన్న అంటున్నారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా' అని సీఎం అన్నారు.గత పదేళ్ల రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టిందని.. ఇప్పుడు చంద్రగ్రహణం అంతరించడంతో తెలంగాణలో మహిళలు స్వేచ్ఛగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ఇందిరమ్మ పాలన రావాలని మహిళలు కోరుకున్నారని.. వారి కోరిక తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన, కాంగ్రెస్ పాలన మధ్య ఉన్న తేడాను మహిళలు గమనిస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు మహిళలను అన్ని రంగాల్లో విస్మరించిందని.. కేసీఆర్ మొదటి టర్మ్‌లో ఆయన కేబినెట్‌లో ఒక్క మహిళా కూడా లేకపోవడమే ఇందుకు నిదర్శమని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 65 లక్షల మంది మహిళలు స్వయం సహాయ సంఘాల్లో ఉన్నారని.. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ నిర్వహణ వారికే అప్పగించామని తెలిపారు. గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతను కూడా మహిళా స్వయం సహాయ సంఘాలకే ఇచ్చామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, గోడౌన్లు కట్టించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా చేస్తామని.. ఇందుకోసం ప్రతి జిల్లాలో ఇందిరా శక్తి భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. సోలార్ ఉత్పత్తిలో అదానీ, అంబానీలతో మా ఆడబిడ్డలు పోటీపడేలా చేస్తామని పేర్కొన్నారు. ఎండకు పంటలు ఎండిన బీఆర్ఎస్ నేతలు నన్ను తిడుతున్నారు.. ఎక్కడ చిన్నా ప్రమాదం జరిగినా నన్నే దూషిస్తున్నారు.. తనను తిడుతూ బీఆర్ఎస్ నేతలు పైశాచికానందం పొందుతున్నారని ఫైర్ అయ్యారు. ఈ వేదికపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరులు పల్గొన్నారు.

## రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాక పోవడంతో అంబర్‌పేట ఫ్లైవర్ కింది భాగం పూర్తి కాలేదన్నారు. హైదారాబాద్-పుణే మార్గంలో బీహెచ్ఈఎల్ వద్ద జాతీయ రహదారి 65 లో ఫ్లైవర్ పూర్తి అయ్యింది. ఇక్కడినుంచి సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగాం - దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఆర్ఆర్ఆర్ అంచనా వ్యయం రూ.18,772 కోట్లు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.. రూ.300 కోట్లతో ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరు లేన్ల నేషనల్ హైవే పూర్తి చేసామని వెల్లడించారు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేవారికి సిగ్నల్ ఫ్రీ రోడ్ అవుతుందన్నారు.. పార్లమెంట్ సమావేశాల తర్వాత నితిన్ గడ్కరీ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ గురుంచి తాను మాట్లాడ దాల్చుకోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వాళ్ళ కన్నా మాకు ఎక్కువ బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. వాళ్ళు చెప్పినవి మమ్మల్ని చేయమంటే ఎలా? అని ప్రశ్నించారు. తాము చెప్పినవి చేస్తామని.. 7.50 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నది అని అప్పుడు మాట్లాడి ఇప్పుడు మూడున్నర లక్ష కొట్లే ఉన్నాయని అనుకున్నా అని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. 'నిన్న ఢిల్లీలో రేవంత్ రెడ్డి మాటలను చూస్తే.. ఇచ్చిన హామీల విషయంలో చేతులు ఎత్తేశారు? వాళ్ళు రాజకీయాలు మాట్లాడుతున్నారు? వాళ్ళకి ప్రజలు జవాబు చెబుతారు? తెలంగాణలో, దక్షిణాది లో ఒక్క పార్లమెంట్ సీట్ తగ్గదు.. జనాభా తగ్గిన సీట్లు తగ్గవు? స్టాలిన్, రేవంత్ లవి బోగస్ మాటలు.. తమిళం గురుంచి స్టాలిన్ చేసింది ఏమీ లేదు. ఎవరినైనా హింది నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? మాతృ భాషలోనే అప్పర్ ప్రైమరీ వరకు బోధన ఉండాలని మేము కోరుకుంటున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అనవసర ఆరోపణలు చేస్తోంది. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. హిందీ భాషను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు. తప్పుడు ప్రచారాలతో దేశానికి, ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు లిఖితపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక కొత్త ప్రాజెక్టులు ముందు వేసుకున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అయ్యింది. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. వచ్చే సంవత్సరం నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుంది. కాంగ్రెస్ మంత్రులు వరంగల్ వెళ్లి చూసి రావాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## అఖిల పక్షానికి రెండు పార్టీల డుమ్మా

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునేవారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తం కూడా చేశారు. మెట్రోకు తాను అడ్డుకాదని క్లారిటీ ఇచ్చారు. సమావేశానికి హాజరైతే ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ తమ పార్టీ స్టాండ్‌ను కచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. అందుకే ఈ రెండు పార్టీల నేతలు హాజరు కాలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే ది కాంగ్రెస్ విమర్శలకు పదను పెట్టేలా ఉంటుందని కూడా అంటున్నారు.

## వరగంల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఎస్ఆర్ఎస్‌పి కాలువల పడ్డ కారు
- ప్రమాదంలో తండ్రీ, కుమారుడు, కుమార్తె మృతి
- బతికి బయటపడ్డ భార్య



**వరంగల్,మార్చి 08(తెలుగు వెలుగు):** జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. స్వగ్రామానికి బయలుదేరిన ఓ కుటుంబాన్ని మార్గ మధ్యలోనే మృత్యువు కాటేసింది. ఈ ఘటనలో తండ్రి, కుమార్తె, కుమారుడు మృతి చెందగా, భార్య ప్రాణాలతో బయటపడింది. వివరాల్లో వెళితే.. వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన ప్రవీణ్ కుటుంబంతో సహా హనుమకొండలో ఉంటున్నారు. శనివారం స్వగ్రామానికి వెళ్లేందుకు భార్య, పిల్లలతో కలిసి కారులో బయలుదేరారు. సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే ప్రవీణ్‌కు ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుందామని వెనుదిరిగారు. యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఎస్ఆర్ఎస్పీ కాల్వలో పడింది. కాల్వలో కొట్టుకుపోతున్న కృష్ణవేణిని స్థానికులు గమనించి రక్షించారు. సాయివర్ధన్ (2) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రవీణ్ (34), కుమార్తె చైత్రసాయి(4) గల్లంతయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కాలువలో నీటి ప్రవాహన్నా తగ్గించి గాలింపు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది, స్థానికుల సాయంతో కారుతో పాటు గల్లంతైన ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు. ఘటనా స్థలిలో కుమారుడు సాయివర్ధన్ మృతదేహాన్ని హత్తుకుని కృష్ణవేణి రోధిస్తున్న తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. సంతోషంగా స్వగ్రామానికి వెళ్తోన్న కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం చిన్నాభిన్నం చేయడంతో ప్రవీణ్ స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

## మహిళలంటే సమాజంలో చిన్నచూపు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంటే సమజంలో ఇంకా చిన్న చూపు చూస్తున్నారు.. మహిళలు అంటే సెకండ్ గ్రేడ్ వర్కర్స్ లా చూస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, అమ్మాయిలను ఆదుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో మహిల వ్యక్తిత్వం వికాసం కోరుకోవాలి.. సమాజంలో మహిళలను ఎదుగనిద్దం, కాపాడుదామని మంత్రి సీతక్క తెలిపారు. మరోవైపు.. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మహిళలకు చేయూత అందిస్తున్నారని, పోలీస్ శాఖ ఫ్రీ హాండ్ ఇచ్చారని అన్నారు. రాష్ట్ర మహిళలకు ప్రభుత్వం నుంచి అమలయ్యే అన్ని హామీలను అందిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మహిళల ఎదుగుదల గుర్తింపు కోసం అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు కష్టాలు అధిగమించి ముందుకు వెళుతున్నారు.. మహిళల భద్రత తమ బాధ్యత అని అన్నారు. మంత్రి సీతక్క ఎన్నో ఒడిదొడుకులు ఎదురుకుని ఈరోజు మన ముందు మంత్రిగా నిలబడ్డారని చెప్పారు. మహిళలు, అమ్మాయిల కోసం సిటి పోలీస్ / షీ టీమ్స్ ఎన్నో భద్రత చర్యలు తీసుకున్నాయని తెలిపారు. మహిళల భద్రత, శాంతి భద్రతలు కాపాడడంలో తాము రాజీపడమని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొన్నారు.

## హామీల్లో కోతలు.. రైతులపై వంచన ఒక్కటే రేవంత్‌కు తెలుసు

(మొదటి పేజీ తరువాయి)



గోరంత, చెప్పుకునేది కొండంత అన్నట్లుంది కాంగ్రెస్ తీరు. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన సమాధానం ప్రకారం, సుమారు రూ. 5 వేల కోట్ల వడ్డీ లేని రుణాల బకాయి ఉంది. బకాయిలే చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం, ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుంది? కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల మహిళలు కోటీశ్వరులు కాదు, అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. 'మహిళలకు ప్రతి నెలా రూ. 2500' ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో మొట్ట మొదటి హామీగా చెప్పి ఏడాదిన్నరగా అమలు చేయని రేవంత్ సర్కారు, ఈరోజు ఇందిరా మహిళా శక్తి పేరిట వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని ప్రతి మహిళకు బకాయి పడ్డ రూ. 37,500 ఎప్పుడు చెల్లిస్తారు? రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, చేతలు మాత్రం గడప దాటవు అని మరోసారి నిరూపితమైంది. గ్యారెంటీలు, 420 హామీలు అని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే రేవంతు సర్కారు, మహిళలను దారుణంగా వంచించింది. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, కేసీఆర్ గారు మహిళా సంక్షేమం, సాధికారత, స్వయం సమృద్ధి కోసం ప్రారంభించిన పథకాలకు మంగళం పాడారు అని హరీశ్‌రావు విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో కేసీఆర్ కిట్టు బంద్ అయ్యింది. కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ బంద్ అయ్యింది. బతుకమ్మ చీరెలు బంద్ అయినయి. ఆరోగ్య లక్ష్మి బంద్ అయ్యింది. ఆరోగ్య మహిళ బంద్ అయ్యింది. పింఛన్ల పెంపు బంద్ అయ్యింది. కడుపు కోతలు మల్లా పెరిగినయి. పెరిగిన క్రైం రేటుతో ఆడబిడ్డలకు భద్రత కరువైంది. నోటిఫికేషన్లు రాక, యువతుల ఉద్యోగ కలల సాకారం ప్రశ్నార్థకమైంది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయకుండా ఇన్నాళ్లూ కాలం వెల్లదీసారు. ఇప్పుడమో అన్నీ చేసినట్లు, మహిళలను కోటీశ్వరులను చేసినట్లు కోట్లు ఖర్చు చేసి ప్రచారం చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం, అధికారంలోకి వచ్చాక అబద్దాలు ప్రచారం చేసుకుంటం అన్నట్లుంది కాంగ్రెస్ వైఖరి అని హరీశ్‌రావు మండిపడ్డారు. మీ అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పి, ఏడాదిన్నరగా మాట తప్పిన హామీలను గుర్తు చేస్తున్నాను. మహాలక్ష్మి కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2500. ఇప్పటికీ అమలు లేదు. సంవత్సరానికి 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తమన్నరు. అతీగతీ లేదు. 18 ఏళ్లు పైబడి, చదువుకునే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఇస్తమన్నరు. ఊసే లేదు. ఆడబిడ్డ పెళ్లికి లక్ష ఆర్థిక సాయంతో పాటు, తులం బంగారం ఇస్తామన్నరు. జాడే లేదు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం నైపుణ్య శిక్షణా కేంద్రంతో పాటు, ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తమన్నరు. పత్తాలేదు. డ్వాక్రా సంఘాలకు పక్కా భవనాలు నిర్మిస్తం అన్నరు. ప్రస్తావన లేదు. పుట్టిన ప్రతి ఆడ బిడ్డకు ఆర్థిక సాయంతో కూడిన 'బంగారు తల్లి' పథకాన్ని పునరుద్దరిస్తం అన్నరు. పథకమే లేదు. అంగన్‌వాడీ టీచర్లకు నెలసరి వేతనం 18,000 లకు పెంచుతూ, ఇపిఎఫ్ పరిధిలోకి తెచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తం అన్నరు. ఆశా వర్కర్లకు తక్షణ మే వేతనాలు పెంచుతం అన్నరు. సోయి లేదు. ఇందులో ఒక్క హామీని అమలు చేయకుండా, నేడు వేడుకలు జరుపుకోవడం నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.





## జిల్లా ఉత్తమ సూపర్వైజర్‌గా ఇరక్ పల్లి సెక్టార్ సూపర్వైజర్ – సుజాత రాథోడ్

**తెలంగాణ తెలుగు వెలుగు నాగల్ గిద్ద ప్రతినిధి మార్చ్ 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ వల్లూరి క్రాంతి , డిడబ్ల్యుఓ లలిత కుమారి,చేతుల మీదుగా, ఇరక్ పల్లి క్లస్టర్ సూపర్వైజర్ జిల్లా ఉత్తమ సూపర్వైజర్ అవార్డు సుజాత రాథోడ్ అందుకున్నరన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ.. ఈ అవార్డు రావడంతో చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. తన పనితనానికి గుర్తించి అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## మహిళలకు అత్యంత ప్రాధాన్యత: ఎమ్మెల్యే నల్లమిల్లి




**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** మన భారతదేశంలో భారత సంస్కృతిలో మహిళలకు మన పూర్వీకులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం తూర్పు గోదావరి జిల్లా బిజెపి కార్యాలయంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఆ రోజున మహిళల రక్షణ కోసం కొన్ని నిబంధనలు పెడితే అది తర్వాత మహిళల హక్కులకు ఇబ్బంది కలిగే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, పార్టీ రాష్ట్ర, జిల్లా మోర్చ అధ్యక్షురాలు నిర్మల కిశోర్,రజని, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రేలంగి శ్రీ దేవి, అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు అబ్బూఫిక్కీ నాగేంద్ర, దత్తు,నర్శిపల్లి హారిక పాల్గొన్నారు.

## బహుమతులందజేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి, కలెక్టర్ ప్రశాంతి

**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ డిపార్ట్మెంట్ అనపర్తి జిబిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీను నాయక్ పర్యవేక్షణలో నిర్వహించిన వ్యాసరచన,వక్తృత్వము, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయడం జరిగిందని ప్రిన్సిపల్ ఎన్ పి అబ్బాయి రెడ్డి చెప్పారు.పోటీల్లో విజేతలైన విద్యార్థులకు శనివారం రాజమండ్రి ఆనం కళా కేంద్రంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిషోర్,డీఎస్పీ విద్య చేతుల మీదుగా బహుమతులు,ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగిందని ప్రిన్సిపల్ అబ్బాయి రెడ్డి తెలిపారు.



## శాంతినికేతన్‌లో ఘనంగా మహిళా దినోత్సవం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పట్టణం నందు శాంతినికేతన్ విద్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి మాలిపటేల్ అరవిందశ్రీ ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కుల పరిరక్షణకు మహిళాల సంక్షేమానికి మహిళల రక్షణకు అనేక విధాల పథకాలు చేయబడుతూ ప్రోత్సాహాన్ని కలిగిస్తున్నాయి అదేవిధంగా మనము కూడా రాష్ట్ర కేంద్ర అభివృద్ధికి పాలుపంచుకోవాలని అన్నారు ఒక మహిళా చదువుకుంటే ఒక కుటుంబం చదువుకున్నట్లే ఆనాడు పెద్దలు అన్నారు వాస్తవానికి విద్యారంగంలో అధిక శాతం మహిళా ఉపాధ్యాయులు ఉండటం మహిళా జాతికే గర్వకారణం కాబట్టి అమ్మలాంటి ఓపిక తో ప్రతి విద్యార్థిని ప్రేమ ఆప్యాయత పెంచి విద్యా బోధన చేసి ఉత్తమ విద్యార్థులు తయారు చేయడానికి కృషి చేయాలి సమాజంలో అన్ని రంగాల్లో కూడా మహిళలు భాగస్వామ్యం కావడానికి ప్రస్తుతరణంలో చాలా అవకాశాలు ఉన్నాయి మంచి మార్గాన్ని ఎంచుకొని మంచి ఆలోచనతో మహిళలు అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ST ఎరుకల కులం వారికి ఎమ్మెల్యే కోటాలో ఒక ఎమ్మెల్సీ ఇవ్వాలి: ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల పురం గోపాల్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** %ST% జాబితాలో ఉన్న ఎరుకల కులం వారికి ఎమ్మెల్యే కోటాలో ఒక ఎమ్మెల్సీ కేటాయించాలని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల పురం గోపాల్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎరుకల సమాజం తరఫున విజ్ఞప్తి చేయడమైనది. తెలంగాణ రాష్ట్రంలో %ST% ఎరుకల సమాజం సుమారుగా 8 లక్షల జనాభా కలిగి ఉన్నాము. ప్రస్తుతము %ST% జాబితాలో ఉన్న కొన్ని ఉపకులాలను లంబాడ. గోండు ఆదివాసి కులాలను రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ గుర్తించి రాజకీయ అవకాశాలు వివిధ హోదాలలో కల్పించుచున్నది. ఈ జాతుల వారు ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా మరియు ఎంపీలు కొనసాగుచు. వారి వారి జాతులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయుచున్నారు. ఈ ఇందిరమ్మ రాజ్యంలో %ST% ఎరుకల కులం వారు ఏ రంగంలో కూడా అభివృద్ధి చెందలేదు. మా ఎరుకల సమాజం కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి మా వంతు ప్రయత్నం చేసి యున్నాము. కానీ మా ఎరుకల సమాజానికి ఇప్పటివరకు ఎటువంటి పదవులు రాలేదు. కావున %ST% ఎరుకల సమాజమునకు ఈ ఇందిరమ్మ రాజ్యం లో %ST% ఎరుకల కులం వారికి ఒక MLC స్థానాన్ని ఎమ్మెల్యేల కోటాలో కేటాయించాల ని. ఎరుకల సమాజం అంతయు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ఎరుకల సంఘం రాష్ట్ర కార్యాలయం నుండి రాష్ట్ర ప్రజలము అందరము కోరుచున్నాము

## మహిళల అభివృద్ధికి మాజీ సిఎం జగన్ విశేష కృషి: మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు





**తెలుగు – వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పార్టీ కార్యాలయంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని రిజర్వేషన్లతో సంబంధం లేకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు మహిళలకు కేటాయించడం ద్వారా వారి అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పేర్కొన్నారు.శనివారం అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఇమ్మంది విజయకుమారి ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన 150 మంది మహిళలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు సత్కరించారు.తొలుత మహిళా సాధికారతను ఆకాంక్షించిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సత్తి ఆదిలక్ష్మి, మహిళలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు మరిన్ని మంచి రోజులు రావాలంటే మళ్లీ వైయస్ జగన్ నాయకత్వం అవసరమని అన్నారు.కార్యక్రమంలో సర్పంచులు వారా కుమారి, కుడిపూడి మాధవి లత, దోకబుర్ర మీనాక్షి, గుత్తుల పుష్ప, వేణు, ఎంపీటీసీలు మచ్చ పాప, కర్రి గీతా సావిత్రి గుత్తుల పాప, గుత్తుల మహాలక్ష్మి, తుమ్మ రాజేశ్వరి,పడాల చంద్రకళ ,తేతలి కళావతి ,బొడ్డు సునీత, మహిళా ప్రజా ప్రతినిధులు,మహిళా విభాగం నాయకురాలు, వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా శక్తి అనంతమైనది: మాజీ ఎంపిటిసి సూర మాధవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** మహిళా దినత్సవం సందర్భంగా సదాశివపేట మండలంలోని నిజాంపూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి సూర మాధవరెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు, ఆశ వర్కర్లకు, అంగన్వాడి ఆయలకు, ఏఎన్ఎం లకు, డ్వాక్రా గ్రూపు మహిళలకు, సీఏ లకు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సూరా మాధవరెడ్డి మాట్లాడుతూసృష్టికి మూలం మహిళ ఆమె శక్తియుక్తులు అపారం. ఆమె ఓ ప్రేరణ. ఓ లాలన. ఆమె లేకుంటే ఈ సృష్టి లేదు. దానికి గమ్యం, గమనం లేదు. మనిషికి జీవం, జీవితమే లేదు. ఆమే లేకుంటే అంతా శూన్యం. అందుకే ఆమెకు శతకోటి వందనాలు. అడుగుపెట్టిన ప్రతి రంగంలోనూ చరిత్ర సృష్టిస్తున్నారన్నారు. అవకాశాలు రాకపోయినా, అవమానాలు ఎదురైనా, ఎవరో వచ్చి సాయం చేస్తారని ఎదురుచూడడం లేదు. ఆకాశం, అవకాశాల్లో సగంగా అంటూ ముందం జలో దూసుకుపోతున్న స్త్రీమూర్తులెందరో. వంట గదికే ఆమెను అంకితం చేయొద్దని. వారిలోని ప్రతిభను వెలికి తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో బి రమేష్, సురా సుభాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ మఠం కరుణాకర్, తలారి ప్రకాష్, ధనుంజయ్, తలారి దేవశ్యం, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాలలో అంగరంగ వైభవంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పట్టణంలోని శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సృష్టికి మూలం స్త్రీ వారి యొక్క ప్రత్యేకత అంతా కాదు ఎనలేనటువంటి సేవలను సమాజానికి అందించడంలో స్త్రీల యొక్క పాత్ర ఎంతో గొప్పది అని కొనియాడారు. కళాశాలలో అధ్యాపకులుగా సేవలు అందిస్తున్నటువంటి మహిళా అధ్యాపకులను కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా కళాశాలలోని విద్యార్థుల చేత ఉపన్యాస పోటీలను నిర్వహించి వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేసినట్లు కళాశాల యాజమాన్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య బృందము మరియు అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- మహిళ విద్యాభివృద్ధి ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యం
- మద్దులపల్లిలో ఘనంగా నిర్వహించిన ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ



**తెలుగు వెలుగు,కామేపల్లి :** మహిళలు అన్ని రంగాల్లో రాణించి అభివృద్ధి చెందాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శిదుగ్గి కృష్ణ అన్నారు.శుక్రవారం కామేపల్లి మండలం మదనపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని ప్రసంగించారు.మహిళా విద్యాభివృద్ధి ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని అన్నారు. సహనానికి ఓర్పుకి ప్రతిరూపం మహిళ అని వారి భద్రత,రక్షణకుప్రభుత్వాలు సంపూర్ణంగా కృషి చేయాలని అన్నారు.మహిళా దినోత్సవం స్ఫూర్తిని ప్రతిరోజు కొనసాగించాలని అన్నారు. మహిళల భద్రత,రక్షణ, సమానత్వం,అభివృద్ధి, సాధికారత తదితర ఫలాలను మహిళలకు అందే విధంగా కృషి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం చేయూతనివ్వాలన్నారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందించి ఆదుకోవాలన్నారు.మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందెందుకు ప్రభుత్వాలు ప్రత్యేక కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఐద్వా కామేపల్లి మండల ప్రతినిధులు కిన్నెర ఉపేంద్ర,గుజ్జుల రమణ, కిన్నెర రామచంద్రయ్య,కామేపల్లి మండల డివైఎఫ్ఐ కార్యదర్శి డేగల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పట్టబద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్సీ అంజిరెడ్డి..

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 8:** రాష్ట్రంలో నిరుద్యోగ పట్టభద్రుల సమస్య పరిష్కారానికి ప్రతిపక్షంగా తమ గొంతును వినిపిస్తామని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు.. శనివారం ఆయన స్వగృహంలో పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ ఎమ్మెల్సీ అంజిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు చూపు బిజెపిపై ఉందని దీనికి తన గెలుపు నిదర్శనమని అన్నారు.. తన గెలుపు కోసం కృషి చేసిన కోణం విటల్ ను అభినందించారు.. ఈ ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి బండల శ్రావణ్.. బుగూడల కృష్ణ.. ప్రభారీలు పాల్గొన్నారు..





# స్వచ్ఛ ఆంధ్ర సాధన దిశగా కసరత్తు : మంత్రి నారాయణ



**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** రాజమహేంద్రవరం, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ లతో పాటు చుట్టుపక్కల మున్సిపాలిటీల చెత్తను కొత్తగా ఏర్పాటు చేసే ప్లాంట్ కు తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ తెలిపారు.శనివారం అనపర్తి నియోజక వర్గంలో మంత్రి పర్యటించారు.ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా మున్సిపాలిటీల నుంచి వచ్చే చెత్త నుంచి ఆదాయం సమకూర్చే క్రమములో విద్యుత్ ను తయారు చేసే ప్లాంట్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్లాంట్ ఏర్పాటు కోసం అనువైన ప్రదేశం గుర్తించడం కోసం అనపర్తి నియోజకవర్గంలోని బలభద్రపురం,కాపవరం గ్రామాల్లో స్థలాలను పరిశీలించినట్లు మంత్రి నారాయణ తెలిపారు.క్షేత్ర స్థాయిలో పరిశీలన సందర్భంలో ప్లాంట్ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు పై అధికారులను వివరాలు అడిగి తెలుసు కోవడం జరిగిందన్నారు. ప్లాంట్ ఎర్పాటు చేసే క్రమంలో చుట్టుపక్కల మున్సిపాలిటీలకు అనుకూలంగా ఉండేలా స్థలాన్ని అన్వేషిస్తున్నట్లు, అందుకు మున్సిపల్ శాఖ ద్వారా ఉత్తర్వులను జారీ చేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో స్వచ్ఛ ఆంధ్ర సాధన దిశగా కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు .ఇక్కడ ఏర్పాటు చేసే ప్లాంట్ ల్లో 20 మున్సిపాలిటీల నుంచీ సేకరించిన వ్యర్థాల నుంచి సంపద సృష్టి, విద్యుత్ ఉత్పత్తి చెయ్యడం జరుగుతుందని మంత్రి నారాయణ తెలిపారు.

# రోజాదేవి రంగారావు ఆధ్వర్యంలో వివేకానంద డివిజన్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద డివిజన్ లో గల మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్స్ స్థానిక మహిళలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో ఆశ వర్కర్లకు పోస్టింగ్ ఇస్తూ వారి వేతవాలని పెంచారని అలాగే అంగన్వాడి టీచర్స్ మరియు ఆయాల వేతనాలు పెంచారని తెలియజేస్తూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆశా వర్కర్లకు నిశ్చిత వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను వట్టి మాటలతో మోసం చేయడం మానుకొని మహిళా అభివృద్ధికి పాటుపడాలని మరియు వారు మహిళలను కోటీశ్వరులు చేస్తామని మరియు ప్రతి మహిళకు 2500 , మహిళ విద్యార్థులకి స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీలను ఈ మహిళా దినోత్సవ సందర్భంగా నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# వివేకానంద నగర్ డివిజన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీ రెడ్డి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వారికి భూమాతకు ఉన్నంత సహనం, ఓర్పు ఉందని అనడంలో అతిశయోక్తి లేదని అన్నారు. బి.జి.పి ప్రభుత్వం బేటి బచావో–బేటి పడావో నినాదంతో మహిళల విద్యకు, సంక్షేమానికి అధిక ప్రాముఖ్యత ఇచ్చిందని, అంతేగాక వివిధ రంగాల్లో మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వారికి ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తున్నారని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీహరి యాదవ్, రేపన్ రాజు, నర్సింగ్ రావు,తిమ్మయ్య, కనకయ్య, లక్ష్మణ్, వేణు, లలితారెడ్డి, మమత, రేణుక, జయ శ్రీ, బిజెపి కార్యకర్తలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారే...



**అన్నపురెడ్డిపల్లి మార్చి 8 (తెలుగు వెలుగు ప్రతినిధి):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు 12వ తారీకు నుండి 17వ తారీకు వరకు అత్యంత వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా గోడ పత్రికలను స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారా యణ ఆలయ కమిటీ సభ్యు లు, అర్చక సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఉండేటట్లు ఏర్పాటు చేయాలని ఆలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.



# బాలానగర్ డివిజన్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం...

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంతారావు.



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భారతీయ జనతా పార్టీ బాలనగర్ డివిజన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మాధవరం కాంతారావు హాజరయ్యారు. భారతీయ జనతా పార్టీ బాలనగర్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ అధ్యక్షతన మహిళా మోర్చా నాయకురాలు శివరంజని, వాణి శ్రీ నాయుడు, రూపల ఆధ్వర్యంలో శుక్రవారం ఫెరోజ్ గూడాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇక్కడ మహిళలతో ఆటల పోటీలు మరియు పాటల కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్పల్లి ఇన్చార్జ్ మాధవరం కాంతారావు విచ్చేసి మహిళా విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు ఎందులోనూ తక్కువ కాదు పురుషులతో సమానమే విద్యారంగంలో గాని, ఉద్యోగ రంగంలో గానీ, రాజకీయ రంగంలో గానీ, అన్ని రంగాల్లో సమానత్వం అని చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ ప్రకారం మహిళలకు మంచి అవకాశాలు ఉన్నాయి మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని కోరుతూ మన భారత రాష్ట్ర పతి ద్రౌపది మురము, మొన్న ఎన్నికల్లో ఢిల్లీలో మహిళ సీఎం గా రేవతి గుప్తాని చేయడం జరిగిందన్నారు. మహిళలు శక్తిగా ఎదగాలని అన్నారు, ఇలా చెప్పుకుంటూ పోతే మహిళలకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మహిళలు సంధ్య, రజిత, పద్మ, మంజుల, సునీత, పద్మజ, మంగ, సుమలత, స్రవంతి, సోని, వరలక్ష్మి, మరియు స్టేట్ కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి,కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సిరెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షులు జి.ఆర్.రమేష్ , శ్రీశైలం, గణేష్, సురేష్ నర్సింగ్

# బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే రాష్ట్ర అభివృద్ధికి అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నాయి

● టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే నని రాష్ట్ర అభివృద్ధినీ అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నారనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అడ్డుకున్న కిషన్ రెడ్డి, బయపడ్డాడు కాబట్టే అఖిలపక్ష సమావేశానికి డుమ్మా కొట్టాడనీ అన్నారు.గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజా ప్రభుత్వం పై బిజెపి బీఆర్ఎస్ కేసీఆర్, హరీష్ రావు మాట్లాడ్తున్న వ్యాఖ్యలపై టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అమలు చేస్తున్నారనీ ఒక్క సంవత్సరంలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అన్నారు. రానున్న మరో ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా బీసీలకు 42 శాతం చట్టబద్ధత కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి కృషిచేస్తుంద నీ తెలియజేశారు. ప్రజలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ మాత్రమే బీఆర్ఎస్ బిజెపికి లొంగిపోయిందనీ భవిషత్తు లో కూడా తెలంగాణలో కాంగ్రెస్ రాజ్యమేలుతుందన్నారు. పార్టీ క్యాడర్లో ఆత్మస్థైర్యం నింపడానికి వీక్ స్టేట్మెంట్లు చేస్తుండు కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా మీ పాత్ర లేదనీ కాంగ్రెస్ పార్టీ చట్టాలను, న్యాయాలను గౌరవిస్తుందన్నారు. రేవంత్ రెడ్డిని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ మల్లగుల్లాలు పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చట్టాలను, న్యాయాలను గౌరవిస్తుందన్నారు. బీఆర్ఎస్ ను తెలంగాణ ప్రజలు పట్టించుకోరనీ నాలుగేళ్ల తర్వాత కూడా కేసీఆర్ బయటకి వచ్చే పరిస్థితి లేదనీ కేసీఆర్ కుటుంబంలోని నలుగురు వాళ్ళ కోసం మాత్రమే పోరాడుతున్నారనీ అన్నారు. బీఆర్ఎస్ కు తెలంగాణ లో భవిషత్తు ఉంటుందనుకోవడం బ్రహ్మ మాత్రమేనని బిజెపి బీఆర్ఎస్ వేరు అంటే ఎవరు నమ్మ రన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే వేరువేరుగా చూడటం లేదనీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం తర్వాత బీజేపీ నేతల మాటలు హాస్యాస్పదం గా ఉన్నాయని బీజేపీ ఓట్ల కోసం ఎన్నికల కోసం పోరాడుతోం దన్నారు. ప్రజల కోసం బీజేపీ ఎప్పుడు పోరాటం చేయదన్నారు. కేసీఆర్ బిజెపిలో వాలిపోవడం ఖాయం మళ్ళీ గెలిచేదే లేదనీ రేవంత్ రెడ్డిని ఎదుర్కోవడం కేసీఆర్ వలన కాదన్నారు. బీజేపీ తో రాజకీయ ఒప్పందమే మిమ్ముల్ని ముంచింది భవిషత్తులో ముంచబోతుంది అన్నారు. భవిష్యత్ లో కాంగ్రెస్ సిద్ధాంతపరమైన పోటీ చేసి బీజేపీ నీ భూస్థాపితం చేయడం ఖాయమని సత్యం శ్రీరంగం అన్నారు.

# మహిళలకు భూదేవికి ఉన్నంత ఓర్పు, సహనం ఉంటుంది...

● బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహిళలకు భూదేవికి ఉన్నంత ఓర్పు, సహనం ఉంటుందనీ బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ లో 1స్ట్ ఫేజ్, దీన్ దయాల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ముందు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎన్వైకే సభ్యులు కుమార్ యాదవ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కాలనీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎత్తరి రమేష్, కుమారచారి, పారిశుద్ధ మహిళా కార్మికులు,ఆరోగ్య సిబ్బంది, కమిటీ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి, మహిళలకు సన్మానం చేసి మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ముందుగా మహిళా లోకానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు. పారిశుద్ధ కార్మికులు అర్ధరాత్రి నుండే వీధుల్లో తిరుగుతూ రోడ్లన్నీశుభ్రం చేసి పరిసరాలను అందంగా తయారు చేయడానికి చేసే త్యాగాలు గొప్పవని అన్నారు. అలాగే ఆరోగ్య సిబ్బంది గల్లి గల్లి తిరుగుతూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తారని అన్నారు. మహిళలకు భూదేవికి ఉన్నంత సహనం ఉంటుందని అందుకే కుటుంబ భారం మరియు సమాజ భారాన్ని మోయగలిగే శక్తి మహిళలకు ఉంటుందని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత మహిళలు అన్ని రంగాల్లో పురోగతిని సాధిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి లక్ష్మి, సంస్కృతిక కార్యదర్శి హేమలత, రఘు,సునీల్ గౌడ్,శంకర్,శాస్త్రి మరియు ఆరోగ్య సెంటర్ ఇంచార్జ్ లు శశికళ,గుణవతి, ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# కల్యాణ లక్ష్మి సృష్టి కర్త, మహిళా సంక్షేమం కోసం పాటుపడిన మహా నేత తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కే.సీ.ఆర్...

- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహిళా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహానేత టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక నేత కెసిఆర్ అని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ఆల్విన్ కాలనీ డివిజన్ లోని గుడ్ విల్ హోటల్ చౌరస్తాలో జిహెచ్ఎంసి మహిళా కార్మికులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. సతీష్ రావు కేక్ కట్ చేసి అనంతరం స్నేహ మోడల్ స్కూల్ లో కరస్పాండెంట్ ఎమ్ రాజు ఆధ్వర్యంలో స్కూల్ ఉపాధ్యాయు రాలుతో కలిసి కేక్ కట్ మహిళలకు అందజేశారు.ఎల్లమ్మ బండ లోని యూపీహెచ్సీ హాస్పిటల్ లో మహిళా స్టాఫ్ తో కలిసి కేక్ కట్ చేసి బహుమతులు అందజే సారు.

# మహిళా గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నా ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 08:** నారాయణఖేడ్ నియోజకవర్గంమనూర్ మండల పరిధిలోని బాదల్ గావ్ గ్రామంలో శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ముందుగా మహిళా మణు లందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ పార్టీ మన ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం అన్ని రంగాల్లో వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు,ఇప్పుడున్న కాలంలో చాలావరకు బాల్యవివాహాలు తగ్గాయనీ , ప్రతి ఒక్కరూ ఆడపిల్లలకు తప్పకుండా కనీసం డిగ్రీ పూర్తి అయ్యే వరకు వివాహాలు చెయ్యద్దు అయితే వాళ్లకు సమాజంలో ఎలా అభివృద్ధి చెందాలని మరియు వారికి పుట్టబోయే పిల్లలకు కూడా ఎంతో కొంత విద్య పట్ల సహాయం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలోని మన నారాయణఖేడ్ నియోజకవర్గం అందులో బాదల్ గావ్ గ్రామానికి ఉత్తమ మహిళల గ్రామంగా ఎన్నుకున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని ఇది జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో మరియు దేశస్థాయిలో ఈ గ్రామానికి మరింత పేరు రావాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే ఎమ్మెల్యే అన్నారు అనంతరం ఎమ్మెల్యే జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మండలాధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి, దిగాంబర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మాజీ సర్పంచ్లు, అశోక్ రెడ్డి పిఎస్ సి ఎస్ ,చైర్మన్, పండరి రెడ్డి మాజీ ఎంపిటిసి, విష్ణువర్ధన్ రెడ్డి,దత్తు రెడ్డి,విజయ్ కుమార్, నింగప్ప పాటిల్,.ప్రభు,.కృష్ణ,డా. అమృత్,డా.తుకారాం. పవన్,మరియుబాదల్ గవ్ గ్రామ మహిళా మణులందరూ, మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# “మహిళల సాధికారత: ఉజ్వల భవిష్యత్తుకు కీలకం”





**తెలుగు వెలుగు మార్చి 8:** మోకిలా – శ్రీ ఆర్యభట్ట పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు ఆటలు పాటలు డాన్స్ లో ఆనందంగా ఉత్సాహంగా పాల్గొన్నారు, విజేతలు బహుమతులు అందుకున్నారు ప్రిన్సిపాల్ బి రవి మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలు మహిళలు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలి అని అన్నారు సమాజంలో మహిళల సహకారాన్ని గుర్తించడం మాకు గర్వకారణం. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి అని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి. రమేష్, మదర్స్, టీచర్స్ పాల్గొన్నారు.

# మొకిలా మాస్టర్ మైండ్ స్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవం





**తెలుగు వెలుగు మార్చి 8, శంకరపల్లి:** మండలంలోని మొకిలా మాస్టర్ మైండ్ స్కూల్లో మహిళా దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా మొకిలా మాజీ ఎంపీటీసీ సభవత్ సరిత రాజు నాయక్ ను సన్మానించారు, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మా పాఠశాలలో వివిధ రంగాల్లో సేవలు అందించిన మహిళలకు సన్మానం చేయడంతో పాటు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది

# పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్లో ఘనంగా మహిళా దినోత్సవం






**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ మార్చ్ 8:** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని మహిళా కానిస్టేబుల్ లకు ఎస్ఐ శంకర్ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలు అని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సునీత జ్యోతి అంజలి కానిస్టేబుల్ వీరేశం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి ఆధ్వర్యంలో ఖేడ్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవము












**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 08:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి మహిళలకు ఆట పోటీలు మరియు సంగీతం మరియు నృత్యాల పోటీలను నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు మరియు వారి సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి,ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ముందుగా ఇక్కడికి విచ్చేసిన మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, నేను ఎమ్మెల్యేగా గెలిచిన మొదటగా నిర్వహించిన కార్యక్రమం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు, మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, ఏ రంగాల్లో ముందుండాలని ఎమ్మెల్యే గారు అన్నారు, మహిళలు ఇంటి గౌరవాన్ని కాపాడుతారని, ముఖ్యంగా మహిళలు విద్య పట్ల ఎక్కువ శ్రద్ధ చూపించి మంచి ఉన్నత స్థాయిలో ఎదగాలని ఎమ్మెల్యే అన్నారు, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ఒక గొప్ప సంకల్పంతో ముందుకు వెళుతున్నారన్నారు, మహిళా సంఘాలకు డ్వాక్రా రుణాలను ఇచ్చి మహిళలకు ఉపాధి అవకాశం కల్పించాలని మా ప్రభుత్వ ఉద్దేశం, మన నారాయణఖేడ్ నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అనంతరం ఎమ్మెల్యే ఆట పోటీల్లో గెలుపొందిన మహిళలందరికి బహుమతులను ప్రధానం చేశారు అనంతరం మహిళా దినోత్సవానికి విచ్చేసిన మహిళలందరికీ ఎమ్మెల్యే గారి దంపతులు శాలువాలతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మహిళలు అందరూ మహిళల పట్ల ఇంత శ్రద్ధతో ఇంత అభిమానంతో నారాయణఖేడ్ నియోజకవర్గం లో గతంలో ఎప్పుడు ఏ నాయకుడు చేయలేని ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేసినందుకు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారికి మా మహిళల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో వారితో పాటు ఆనంద్ స్వరూప్ శెట్కార్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, దారం శంకర్ సెట్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,మాజీ కౌన్సిలర్లు, రమేష్ చౌహాన్,మరియు వివిధ మండలాల ఎమ్ఈవో లు, వివిధ రంగాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గోదావరి జలాల రాకతో హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

**● కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు**



**అన్నపరెడ్డిపల్లి మార్చి8( తెలుగువెలుగు ప్రతినిధి):** అశ్వారావుపేట నియెజకవర్గంలో సీతారామ ప్రాజెక్ట్ కాలువ ద్వారా అన్ని మండలాల్లోగల గ్రామ రైతులు వరి మరియు ఆరుతడి పంటలకు గత నాలుగు రోజులు నుండి సీతారామ కెనాల్ లో నుంచి నీళ్ళు పుష్కలంగా పారుతున్నాయి. సదరు రైతులు మోటర్లు, ఇంజన్ల ద్వారా వారి పంట పొలాలకు నీళ్ళు పెట్టుకుంటు సంతోషంతో కాలువలో పారుతున్న గోదావరి జలాలకు పూజలు చేస్తూ వారి ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. అదేవిధంగా ములకలపల్లి మండలం రామచంద్రపురం గ్రామ ప్రజలతోపాటు పలువురు మహిళలు గోదావరి జలాలను తీసుకుని విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి అభిషేకించడానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. అన్ని గ్రామాల్లో రైతులు గత నాలుగు రోజులు నుండి ఎంతో సంతోషంగా గోదావరి జలాలను చూడటానికి పెద్ద ఎత్తుగా వెళుతున్నారు.గోదావరి జలాలు కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంతో శ్రమించి రైతులకు నీళు ళ్ళ అందించడంతో ప్రతిపక్ష రాజకీయ నాయకులకు ఏమి చేయాలో పాలు పోక సందిగ్ధ అవస్థలో రైతులను మరియు కొంతమంది సొంత పార్టీ నాయకులను రైతులుగా చేర్చి వారితో అవాకులు చవాకులు పేలుస్తూ ప్రజలను మరోసారి మభ్యపెట్టి రాజకీయ లబ్ధి కోసం కల్లబొల్లి మాటలు చెప్తూ అన్ని మేమే చేశాం అని తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు. ప్రజలు, రైతులు మీ కళ్ళబొల్లి మాటలు నమ్మే స్థితిలో లేరు అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెప్తారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లేని సమస్య ఒక గ్రామానికొ ఒక నియెజకవర్గానికో రాదు. అని గుర్తుంచుకోవాలి. గోదావరి జలాలు ఎక్కడకి పోవాలి అన్నా మన మండలం దాటి పోవాలి అని కొంత మంది గుర్తుంచుకోవాలి, రానున్న కాలంలో అన్ని గ్రామాల్లో వున్న చెరువులు, కుంటలు కూడా ఎండాకాలం, వర్షాకాలం అనే తేడా లేకుండా నిండు కుండలా నీళ్ళు నిల్వ వుంటాయి.

# గరిమిళ్లపల్లి - ఓడేడు మధ్య తాత్కాలిక రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తి



**టేకుమట్ల, మార్చి 8 :** ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ.. పోలీస్, పీఆర్ అధికారుల సహకారంతో రోడ్డు పునరుద్ధరణ పనులు.. కొనసాగుతున్న రాకపోకలు. ఎమ్మెల్యే జీఎస్సార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్న రెండు జిల్లాల ప్రజలు..టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి శివారు కలికోటపల్లి – పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ మధ్య ఉన్న మానేరు వాగులో ఉన్న తాత్కాలిక మట్టి రోడ్డును కొందరు వ్యక్తులు జెసిబి తో గుంతలు తీసి, రాకపోకలకు అంతరాయం ఏర్పాటు చేశారు. కాగా, అటు పెద్దపల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు వారి ప్రయాణాలకు ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది.ఇట్టి విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పోలీసు, పీఆర్ అధికారులతో మాట్లాడి వారి సహకారంతో తాత్కాలిక మట్టి రోడ్డు పునరుద్ధరణ పనులను ఈరోజు శనివారం పూర్తి చేయించారు. దీంతో, రెండు జిల్లాల మధ్య మానేరు వాగులో ప్రస్తుతం రాకపోకలు కొనసాగుతున్నాయి. దీంతో, రెండు జిల్లాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ మల్లేష్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# సమాజ పాత్రలో మహిళల ప్రాధాన్యత ఎక్కువ

**● మహిళల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట**

**● మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్. లక్ష్మి**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** శనివారం సదాశివపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారని మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత ఉద్యోగాల్లో ఇంకా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు సమానాత్వం కోసం మహిళలు పోరా డి మార్చి 8న మహిళలు తమ హక్కుల ను సాధించుకున్నామన్నారు. మహిళలపై జరుగుతున్న ఆగాహిత్యాలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని నిందితులకు కఠిన శిక్షలు అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. మహిళలు లేనిదే సమాజం లేదని, ఆధునిక యుగంలో మహిళలు మరిన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు తాజోద్దీన్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప, సాధాక్ అలీ, మహిళ సమాఖ్య నాయకులు రజినీ, అశ్వినీ, లత , రాజమ్మ, లక్ష్మి, మాధవి తదితరులు ఉన్నారు

# జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**బయ్యారం,మార్చి 8:** జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో బయ్యారం మండలంలో కేజీబీవీ విద్యాలయంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఇ.నిర్మల అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.జీవన్ ఆధార్ సొసైటీ డైరెక్టర్ సాక్రుబాయి మాట్లాడుతూ 1977 లో ఐక్యరాజ్య సమితి నిర్ణయించిన మార్చి 8వ,తేది నాడు ప్రతి సంవత్సరం అన్ని దేశాలలో నిర్వహించడం జరుగుతుందని పని గంటలు తగ్గించాలని మగవారితో సమాన కూలీ ఇవ్వాలని ఉద్యమాలు ర్యాలీలు చేశారు.మహిళా హక్కులు అసమానతలు గురుంచి, మహిళలు ఏ ఏ రంగాలలో ఉన్నారని అనే విషయం చర్చించారు. స్త్రీల, ఆడపిల్లలపై జరుగుతున్న హింస లైంగిక దాడులు గురుంచి,బాల్యవివాహాలు,బాలల హక్కులు, అక్రమ రవాణా విషయాలు చర్చించుకుంటూ, కుటుంబంలో పిల్లల మీద దృష్టి పెట్టాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులది అమ్మ నాన్నది అనే విషయాన్ని మాట్లాడుకోవడం జరిగిందని గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి చర్చించుకోవడం జరిగిందని మీడియా వల్ల ఎలాంటి ప్రభావ పడుతుంది అనే విషయము చర్చించుకుంటూ, సమాజం గురుంచి ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనేది పిల్లలకు వివరించడం జరిగిందని ఈ కార్యక్రమం కో ఆర్డినేటర్ నాగరాజు అనుష,కవిత,వీరకుమారి,శైక్ల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# యువతకు క్రీడలతోపాటు శరీర దృఢత్వం కూడా ముఖ్యం

● ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్



**గంగూరు మార్చి 08(తెలుగు వెలుగు):** పెనమలూరు నియోజకవర్గం, గంగూరు గ్రామంలో సిద్దు వగలగని, సమతా వగలగని వార్ల ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభిస్తున్న స్పోర్ట్స్ అండ్ ఫిట్నెస్ క్లబ్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువతకు క్రీడలతోపాటు శరీర దృఢత్వం కూడా చాలా ముఖ్యమని, మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనినైనా సాధించడానికి అవకాశం ఉంటుందని, దానిలో భాగంగానే స్పోర్ట్స్ సెంటర్లు మరియు జిమ్ లు ఏర్పాటు చేయడం మంచి పరిణామమని నూతనంగా గంగూరులో ప్రారంభిస్తున్న టువంటి స్పోర్ట్స్ అండ్ ఫిట్నెస్ క్లబ్ ను ప్రారంభిస్తున్న ప్రొప్రేటర్లు సిద్దు మరియు సమతా గార్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి అబ్దుల్ సగిర్, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి కుప్పాల వెంకటసుబ్బయ్య (కడప), అబ్దుల్ జహీర్, అబ్దుల్ బాజీ తదితరులు పాల్గొన్నారు

## చమర్తి సహకారంతో ఆడపూరు మంచాలమ్మ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**రాజంపేట 08(తెలుగు వెలుగు):** రాజంపేట నియోజకవర్గం, నందలూరు మండలం, ఆడపూరు గ్రామం నందు వెలసియున్న శ్రీ మంచాలమ్మ జాతర సందర్భంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు సహకారంతో ఈనెల 8 వ తారీకు నుండి 21వ తారీకు వరకు క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నామని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపూరి వేణుగోపాల్ తెలియజేశారు. శనివారం నాడు నందలూరు మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్ తో కలిసి ఇరుజట్ల క్రికెట్ టీం లను పరిచయం చేసుకొని అనంతరం వేట క్రికెట్ మ్యాచ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడంలో జగన్మోహన్ రాజు ముందుంటారు అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయ ని గెలుపోటములు సమానంగా తీసుకోవాలన్నారు తెలుగుదేశం పార్టీ క్రీడలకు ప్రత్యేక గుర్తింపునిస్తుందని రాష్ట్రంలో క్రీడలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పల్లె పాటూరు గ్రామ టీడీపి అధ్యక్షులు గంధం గంగాధర్, ముమ్మిడిశెట్టి రమేష్, క్రికెట్ టోర్నమెంట్ కార్యనిర్వాహకులు రాజా,రిషి, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ విద్యావంతురాలు కావాలి: తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య



**తిరుపతి మార్చి 08(తెలుగు వెలుగు):** ప్రతి మహిళ విద్యావంతురాలు కావాలని అప్పుడే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుదల సాధిస్తుందని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అన్నారు. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య, మహిళా ఉద్యోగులు కేక్ కట్ చేసి పరస్పరం శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మహిళలు విద్యా వంతులు అయితే ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేడు ప్రతి రంగంలో మహిళలు రాణిస్తున్నారని అన్నారు. ప్రతి మహిళ విజయం వెనుక ఒక పురుషుడు ఉంటారని అన్నారు. మన విజయానికి కారణమైన తండ్రి, భర్త, సోదరుడు, కుమారుడు ఐనా ఈ మహిళా దినోత్సవం రోజు గుర్తుచుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఆడబిడ్డను కనీసం డిగ్రీ వరకు చదివించి, వాళ్ళ కాళ్ళ మీద వారు నిలబడే వరకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. చిన్నతనంలో పెళ్ళిళ్ళు చేయవద్దని, వారు చదువుకుంటేనే వారు సొంతంగా నిర్ణయాలు తీసుకోగలరని అన్నారు. తుడా లో ఎక్కువ మంది మహిళా ఉద్యోగులు ఉన్నారని పరస్పరం సహకారించుకుని మీ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మహిళా దినోత్సవ వేడుకల్లో కార్యదర్శి వెంకట నారాయణ , సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, సి.పి.ఓ. దేవికుమారి, ఈఈ రవీంద్ర, ఎల్.ఎ.ఓ.సృజన, ఉద్యానవన శాఖాధికారి మాలతి, మేఘన, గాయత్రి, హరిని, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముస్లిం ఇనాం భూముల సమస్యలు పరిష్కరించండి: మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి



**పులివెందుల మార్చి 08(తెలుగు వెలుగు):** ముస్లిం కు అండగా ఉంటామని గతంలో ముస్లింలకిచ్చిన భూములను సర్వే చేసి వాటికు హద్దులు ఉండేలా చేస్తామని పులివెందుల టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారము ముస్లిం మైనార్టీ నాయకులతో కలసి పులివెందుల ఆర్డీవో చిన్నయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరుల ఇనాం భూముల సమస్యలను పరిష్కారం చేసి వారికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఆర్డీఓ చిన్నయ్య మాట్లాడుతూ ముస్లిం సోదరుల ఇనాం భూమి సమస్యలను పరిష్కారం చేసి వారికి న్యాయం చేస్తామని ముస్లిం సోదరులు నమాజ్ చేసుకోవడానికి నమాజ్ చేసుకునే ప్రాంతం దూరంగా ఉండటంతో వారికి ఇబ్బందిగా ఉండటంవల్ల కొత్త మసీదుల నిర్మాణానికి ప్రభుత్వం తరపున సాయం చేస్తామని ఆర్డీవో తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీలో కొత్తగా ఎవరికి ఇబ్బందులు లేకుండా కొత్త మసీదులు నిర్మాణం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

# రోడ్ల అభివృద్ధిలో నాణ్యతలో ఎక్కడా రాజీకి తావులేదు: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**కడప రూరల్ మార్చి 08(తెలుగు వెలుగు):** రోడ్ల అభివృద్ధిలో, నాణ్యతలో ఎక్కడా రాజీకి తావులేదని..అధికారులు చిత్తశుద్ధితో పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా శనివారం కడప జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి స్థానిక కడప ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జిల్లా ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో రోడ్ల అభివృద్ధి పనులు గుంతల రహిత రోడ్ల మరమ్మతులు పనులపై మంత్రి ఆర్ అండ్ బీ శాఖ అధికారులను ఆరా తీశారు.. కడప జిల్లా పరిధిలో గుంతల రహిత రోడ్ల కార్యక్రమంలో భాగంగా 219 పనులు గాను 35 కోట్లు కేటాయించగా, 97% పనులు ఇప్పటి వరకు పూర్తి చేసినట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.. అలాగే కడప బైపాస్ కు 14 కిలోమీటర్లు గుంతలు పూడ్చడానికి ఒప్పందం పూర్తయినట్లు, త్వరలోనే పనులు ప్రారంభించి 10 రోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు తెలియజేశారు. అలాగే ఇర్ ఖాన్ సర్కిల్ నుండి ఊటుకూరు వరకు 6 కి.మీ గుంతలు పూడ్చే పనులు ప్రారంభించినట్లు తెలియజేశారు.. త్వరలోనే 100% గుంతల రహిత జిల్లాగా మారుస్తామని అధికారులు మంత్రి తెలియజేశారు.. రోడ్ల అభివృద్ధి కార్యక్రమాల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని, సకాలంలో బిల్లులు అప్లోడ్ చేసే కాంట్రాక్టర్ లకు చెల్లింపులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించడం జరిగింది

# జిల్లాలో బీసీ వర్గాలను బలోపేతం చేయాలి: మంత్రి ఎస్.సవిత



**కడప టౌన్ మార్చి 08(తెలుగు వెలుగు):** జిల్లాలో వెనుకబడిన తరగతుల వర్గాలను బలోపేతం చేసి ముందుకు నడిపించాలని.. రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో.. బీసీ సంక్షేమ శాఖాధికారులు, ఎంజేపీ (మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే) విద్యాలయాల ప్రిన్సిపాళ్లు, చేనేత జౌళిశాఖ అధికారులతో.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. ఎంజేపీ స్కూళ్లలో చిన్న చిన్నమరమ్మతులకు స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి నిధులు సమీకరించాలన్నారు. జిల్లాలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధిలో భాగంగా.. ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి సీఎస్ఆర్ నిధుల సేకరణకు ప్రయత్నించాలని సూచించారు. సీఎస్ఆర్ నిధులను అందించేందుకు ముందుకొచ్చేవారి.. సొంత నియోజకవర్గాల్లోని సంక్షేమ హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను ప్రాధాన్యతతో అభివృద్ధి చేస్తామని కూడా దాతలకు తెలియజేస్తూ.. వారిని ప్రోత్సహించాలన్నారు. అంతేకాకుండా జిల్లాలోని ఆయా నియోజక వర్గాల్లోని సంక్షేమ హాస్టళ్లలో చేపట్టాల్సిన మరమ్మతుల కోసం ఎమ్మెల్యేలు, ఎంపీలు ముందుకొస్తారన్నారు. ఓనిపెంట ఎంజేపీ స్కూల్ లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ ప్రవేశాల అనుమతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళతామని మంత్రి హామీ ఇచ్చారు. హాస్టళ్ల సొంత భవనాల నిర్మాణం కోసం స్థల సేకరణకు స్థానిక ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాలన్నారు. అనంతరం త్వరలో ప్రారంభం కానున్న టెన్త్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను ఏవిధంగా సమాయత్తం చేస్తున్నారని బీసీ సంక్షేమ శాఖ అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రుణాలు అందుకుంటున్న లబ్దిదారులు యూనిట్ల స్థాపనకు తీసుకుంటున్న చర్యలు, ఆ వివరాలపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. స్వయం ఉపాధి పథకాల యూనిట్ల స్థాపనకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యేలకు సమాచారం అందించాలన్నారు. అలాగే గత బడ్జెట్ కు సంబంధించిన యూనిట్లను త్వరితగతిన ప్రారంభించేందుకు సన్నాహాలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రస్తుత నూతన బడ్జెట్లో భాగంగా.. లబ్ధిదారులకు త్వరలో ఆర్డర్లను కూడా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలోని ఆప్కో వస్త్రాలయాల్లో అమ్మకాలను మరింత పెంచేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశిస్తూ... ఆప్కో షోరూమ్ లలో ఎంతమంది సిబ్బంది ఉన్నారనే వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో అర్హులైన చేనేతలను యూనిట్ల స్థాపనకు ప్రోత్సహించాలని ఖాదీ గ్రామీణాభివృద్ధి శాఖాధికారులను మంత్రి సవిత ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని సంక్షేమ హాస్టళ్లలోనూ సన్న బియ్యంతో వండిన భోజనాన్నే విద్యార్థులకు ఉపయోగించాలని బీసీ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించాయి. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ప్రక్షాళన చేస్తున్నారన్నారు. ప్రజలకు ఒక జవాబుదారీతనంతో సుపరిపాలన అందిస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సక్రమంగా, విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అని అధికారులకు ఆమె గుర్తు చేశారు. ఈ సమావేశంలో తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి భరత్ రెడ్డి, హ్యాండ్ లూమ్స్ డెవలప్మెంట్ అధికారి అహ్మద్, బీసీ సంక్షేమ హాస్టళ్ల వెల్ఫేర్ అధికారులు, ఎంజేపీ ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడా లేని నిబంధనలు కాశినాయన క్షేత్రంలో ఎందుకు

● మిగతా ప్రాంతాల్లో అటవీ ప్రాంతాన్ని ఆక్రమించుకుంటున్న చర్యలేవి?

● రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు సురేంద్రారెడ్డి ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి



**పులివెందుల మార్చి 08(తెలుగు వెలుగు):** జ్యోతి క్షేత్రంలో కాశిరెడ్డి నాయన ఆశ్రమ వసతి గృహాలను పడగొడుతున్న కూటమి ప్రభుత్వం పనిచేయడానికి శక్తి లేక, ప్రజలకు మేలు చేసే పనిచేయ లేక, ప్రజలకు కీడు చేయుటకు సంకల్పించిందని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. శనివారం ఆయన తెలుపుతూ కాశిరెడ్డి నాయన జ్యోతి ఆశ్రమం చివరిరోజుల్లో కన్న బిడ్డలు కూడు పెట్టకపోతే, అనగా ఇవ్వడానికి కాశినాయన ఉన్నాడనే మునలోళ్ల నమ్మకాన్ని పడగొట్టారని, ఆకలంటూ వెళ్లిన వాడికి లేదనకుండా కుడుపునింపుతున్న దాతృత్వాన్ని పడగొట్టారని, ఎంత మంది వచ్చారు, ఎన్నాళ్లుంటారు, మీ కులమేంటి, గోత్రమేంటి, మతమేంటి, ప్రాంతమేంటి, అనే పట్టింపు లేకుండా జరిగే నిత్యాన్నదానాన్ని పడగొట్టారన్నారు. అదేంటి ఆశ్రమం పేరిట అడవిని ఆక్రమిస్తే ఎలా..?అడనిలే టైగర్ జోన్ అంటారేమోనని, ఎక్కడ లేదు అడవి..! ఎక్కడ లేదు రిజర్వ్ ఫారెస్ట్..దేశంలో ఎంతోమంది రాజకీయ నాయకుల చేతులలో ఎంతో అడవి భూమిని ఆక్రమించారని, వారందరిని మీద ఎటువంటి యాక్షన్లు లేకుండా దేవుడి దగ్గర ఎంతోమంది సేద తీరుతున్న అనాథలైన వారు వారి జీవన భృతి జరుగుతున్నది. అటువంటి చోట మీ ప్రతాపము చూపించకండని హితవు పలికారు. పోరుమామిళ్ల నుంచి జ్యోతి(కాశినాయన ఆశ్రమం) వెళ్లే ఆర్టీసీ బస్సులను అడవిలోకి అడుగుపెట్టనివ్వకుండా చివరి పల్లె అయిన వరికుంట్ల గ్రామం దగ్గరే ఆపి అటునుంచి అటే వెనక్కి పంపిస్తున్నారని, సామాన్య ప్రయాణికులు, భక్తులు అక్కడినుంచి ఆటోలు తీసుకుని జ్యోతి వెళ్లాల్సి ఉంటుందని, అక్కడి పరిస్థితి అంత దారుణంగా ఉందన్నారు. అడవి మధ్యలో ఉన్న గుడుల్లో, చర్చిలలో అక్కడెక్కడా లేని నిబంధనలు, కఠిన చర్యలు నల్లమల టైగర్ జోన్ దక్షిణపు అంచున, తూర్పు కొసన కాశినాయన మీద మాత్రమే ఎందుకు అని ప్రశ్నించారు. నిత్యాన్నదానం పేరిట వచ్చిన భక్తుల్ని చందాలు, విరాళాల పేరిట దోచుకుతింటున్నారా..! లేదే. రైతులకి రైతులే స్వచ్ఛందంగా నడుపుకునే ఆశ్రమమదని, మరీ ఇబ్బందిగా ఉంటే ఆశ్రమ నిర్వాహకులు ఊరూరు తిరిగి స్వచ్ఛందంగా ధాన్యం సేకరించి మరీ అన్న సత్రం నిర్వహిస్తుంటారన్నారు. అడవి గొప్పదే, సృష్టిలో ప్రతి జీవి ప్రత్యేకమైనదే, మనిషిగా వన్యప్రాణులకు మనమివ్వాల్సిన సమతుల్యత, రక్షణ ఖచ్చితంగా ఇవ్వాలని, కానీ ఎక్కడా లేనట్టు, ఇక్కడే ఎందుకింత నిర్వంద చర్యలు అని పేర్కొన్నారు. అటవీ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ ఉండటం, హిందువుల మనోభావాలు అస్సలు దెబ్బతినకపోవడం, ఈ వార్త అసలు బయటికి రాకపోవడం మరింత ఆశ్చర్యకరం.దయచేసి కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వము ఇప్పటికి అయినా కళ్ళు తెరిచి కాశిరెడ్డి నాయన ఆశ్రమాన్ని నిర్వీర్యం చేయకుండా ఉన్నది ఉన్నట్లుగా భక్తులకు ఇబ్బంది లేకుండా బస్సులు నడుపుతూ ఆశ్రమంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తారని కోరుచున్నాము .మీరు కాశిరెడ్డి నాయన ఆశ్రమాన్ని జ్యోతి ఆశ్రమం భక్తులకు ఇబ్బంది కలిగిస్తూ ఉంటే ఇలా గుళ్ళు గోపురాలు పడగొడుతూ ఉంటే బిజెపి మరియు ఎప్పుడూ ఏదో ఒక మాల ధరిస్తున్న సనాతన ధర్మ నేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి మరియు విశ్వహిందూ పరిషత్ వాళ్లకు బజరంగ్దళ్ వాళ్లకు హిందూ ధర్మ రక్షణ సేవ వాళ్లకు ఇది కనపడడం లేదా దయచేసి ప్రతి ఒక్క హిందువు ఐక్యంగా ఉండి ఇలాంటి చర్యలను ఎదుర్కొన్నాము ఇప్పుడున్న ఈ ప్రభుత్వాలు ఇలాంటి చర్యలు మానుకోకపోతే చాలా గందరగోళమైన పరిస్థితిని ఎదుర్కొంటారు . అన్నా క్యాంటీన్ ల పేరుతో ప్రతి ఒక్కరి దగ్గర ఐదు రూపాయలు వసూలు చేస్తూ ప్రభుత్వం ?90 రూపాయలు ఖర్చు చేస్తున్నారు భక్తుల దగ్గర ఒక రూపాయి కూడా తీసుకోకుండా నిత్యాన్నదానం చేస్తున్నారు కాసినాయన ఆశ్రమం వారు అలాంటి ఆశ్రమాలపై ఇలా చేయడం చాలా ఘోరమైన చర్య కాశినాయన ఆశ్రమం కాశినాయన రెడ్డి కాబట్టే ఎక్కడ రెడ్లకు పేరు రాకూడదని ఇలా చేస్తున్నారు ఆశ్రమాలపై ఇలాంటి చర్యలు ఆపకపోతే హిందువులందరూ ఒక్కటై ఈ ప్రభుత్వాలకు తగిన విధంగా బుద్ధి చెప్పాల్సి వస్తుంది అని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపు రెడ్డి సురేంద్రరెడ్డి ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి పత్రిక ముఖంగా తెలపడం జరిగింది

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం,
09 మార్చి 2025



# ఉచిత విద్య ఉపాధ్యాయనిలకు ఉపాధ్యాయ బృందం సతీమణులకు ఘనంగా సత్కారం

**● సృష్టిలో స్త్రీ శక్తి అనంతం మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్**



**పులివెందుల మార్చి 08(తెలుగు వెలుగు):** పట్టణం లోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలు గా ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కి ఏర్పాటు చేసిన ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లోని మహిళా ఉపాధ్యాయనీలకు మరియు ఉపాధ్యాయుల సతీమణులకు అభినందన కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నప్ప లు మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం అందిస్తున్న గ్రామీణ, పట్టణ ప్రాంత పేద విద్యార్థుల కొరకు అహర్నిశలు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ సృష్టి లో స్త్రీ శక్తి అనంతం అని, స్త్రీ లేనిదే ఈ సృష్టి లో మానవాలి మనుగడ సాగదని, అలాంటి స్త్రీల ఋణం ఎన్నటికీ తీర్చుకోలేనిది అని పేర్కొన్నారు. ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం వెంకటనారాయణ, రామక్రిష్ణయ్య, మహేశ్వర్ రెడ్డి, సుబ్బిరెడ్డి దంపతులు మరియు ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లోని మహిళా ఉపాధ్యాయనీలు డాక్టర్ శేష మహేశ్వరమ్మ,శ్రీదేవి, సేవాసమితి కార్యదర్శి సునీత, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్,సభ్యులు చాంద్ బాషా, ఉర్దూ అకాడమీ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

# సృష్టికి మూలం మహిళలు: సీనియర్ డాక్టర్ కోటేశ్వరి



**రాయచోటి 08(తెలుగు వెలుగు):** సృష్టికి మూలం సహనానికి మారుపేరు మహిళలని సీనియర్ డాక్టర్ కోటేశ్వరి, అన్నారు. రాయచోటి పట్టణం ఏరియా ఆసుపత్రి సమావేశ హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు జిల్లా ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్ ఆదేశాల మేరకు నివారణ మరియు నియంత్రణ సంస్థ పి సి ఎస్ ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీనియర్ డాక్టర్ కోటేశ్వరి మరియు డాక్టర్ అర్చన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికల పుట్టుక తగ్గిపోతుందని దీనిపై మహిళలు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు డాక్టర్ అర్చన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని కావున మహిళలను చులకన చేయరాదని ఆమె పేర్కొన్నారు ప్రస్తుత సమాజంలో అక్కడక్కడ మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని వాటిని ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డాక్టర్ డేవిడ్ సుకుమార్ మాట్లాడుతూ అమ్మాయిలు పుడుతున్నారని తల్లిదండ్రులు అధైర్య పడరాదని మహిళలు పురుషుల తో సమానమని పేర్కొన్నారు. రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఎన్ని ఇబ్బందులు ఉన్నా తన పిల్లల పట్ల తన కుటుంబం పట్ల అహర్నిశలు పనిచేయడం అలుపెరగని వారు అన్నారు. సమావేశంలో ప్రాజెక్ట్ మేనేజర్ టి. స్వాతి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసి అమ్మాయిలు అయితే కడుపులోనే చంపేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి నిర్ధారణ పరీక్షలు చేసేవారు గర్భంలో ఉన్న శిశువు యొక్క లింగ నిర్ధారణ తల్లిదండ్రులకు తెలియజేయరాదని ఆమె కోరారు **డాక్టర్లకు సన్మానం...** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా డాక్టర్లు కోటేశ్వరి, అర్చనలను పి సి ఎస్ ఎస్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది కేక్ కట్ చేసి దుశ్యాలవాలతో పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి సి ఎస్ ఎస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# జూదరులు అరెస్ట్



**రామాపురం మార్చి 08(తెలుగు వెలుగు):** రామాపురం మండలం చిట్లూరు పంచాయతీలోని పాలనగారిపల్లె సమీపంలో జూదం ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి చెప్పారు వివరాలు ఇలా ఉన్నాయి అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి సి.ఐ. సూచనల మేరకు రామాపురం ఎస్.ఐ. పీవీ సుధాకర్ రెడ్డి కి వచ్చిన సమాచారం మేరకు రామాపురం మండలం, చిట్లూరు గ్రామం, పాలన్నగారిపల్లి దక్షణము వైపు గల కంప చెట్ల కింద జూదమాడుతున్న విషయం తెలుసుకున్న రామాపురం ఎస్ఐ తమ బృందం జూదరులను చుట్టుముట్టగా కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు మరి కొంతమంది ్న పరారయ్యారు వారిలో నందులూరు అంజినేయరెడ్డి, 45సం, తండ్రి పాపిరెడ్డి, పాలన్నగారిపల్లి, చిట్లూరు గ్రామము, అన్నమయ్య జిల్లా మువ్వ చిన్మయా నంద యాదవ్, 31 సం, తండ్రి సుబ్రమణ్యం. ఆయిల్ రోటరీ వీధి, లక్కిరెడ్డిపల్లి, అన్నమయ్య జిల్లా ఇంకా ముగ్గరు వ్యక్తులు మంగతాయి అను జూదమును అడుతుండగా వారి చుట్టుముట్టి పట్టుకోగా వారిలో ముగ్గరు వ్యక్తులు పారిపోగ ఇద్దరినీ పట్టుకొని వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 20,700/- రూపాయల డబ్బులు. ఒక కారు రెండు ద్విచక్రవాహనాలు, 4 సెల్ ఫోన్లను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయడమైనది. అని రామా పురం ఎస్.ఐ. తెలిపారు. రామాపురం మండలం నందు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు గురించి తెలిసిన యెడల లక్కిరెడ్డిపల్లి సిఐ 9121100554 రామాపురం ఎస్.ఐ. 9121100558 ఫోన్ నెంబర్ల ద్వారా తెలుపగలరు. అని చెప్పారు రామాపురం మండలం నందు ఇటువంటి చట్ట వ్యతిరేక పనులు జరిగిన వారి పైన కఠినమైన చర్యలు తీసుకొనబడు తాయని హెచ్చరించారు

# మదర్ థెరీసా లాంటి మహా మనిషిని స్మరించుకోవడం గర్వకారణం



**పత్తికొండ మార్చి 08(తెలుగు వెలుగు):** సమాజంలో మహిళల కంటూ గుర్తింపు తీసుకొచ్చి, సేవ మార్గంలో ముందుకు సాగిన మదర్ థెరీసా లాంటి మహా మనిషిని స్మరించుకోవడం ఎంతో గర్వకారణమని పత్తికొండ మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, సర్పంచ్ కొమ్ము దీపికలు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పత్తికొండ గ్రామపంచాయతీలో మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళ శక్తి యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ, వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై మార్చి 12న మహా ధర్నా



**నంద్యాల మార్చి 08(తెలుగు వెలుగు):** 100 రోజులు ఉపాధి పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పని దినాలు సమ్మర్ అలవెన్స్, అన్పేస్లిప్ లు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష లు %ఎ%, నాగేశ్వరావు సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న, బాలవెంకట్ లు అన్నారు. శనివారం నంద్యాల మండల పరిధిలోని చాపిరేవుల,పండురంగాపురం గ్రామలలో ఉపాధి పనులు చేస్తున్న ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు కోట్ల మంది పేదలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారన్నారు. వీరికి సొంత ఆస్తులు లేక చదువుకున్న వారికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక నిత్యం పొట్టకూటికోసం ఏ పని దొరుకుతే ఆ పనికి డిగ్రీ, పీజీ చదువుకున్న నిరుద్యోగులు ఆటో, భవన నిర్మాణ ఉపాధి పనులకు వెళు ్నారన్నారు. ఆ పనుల్లో కూడా పోటీ పెరిగే చేతునిండా పని దొరకక సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వలసలను నివారించి ఉపాధి హామీ పని 200 రోజులకు పెంపు చేయాలన్నారు. వలస కార్మికులకు ఉచితంగా రవాణా సౌకర్యం, బియ్యం, గ్యాస్ బండ అందించాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షల నగదు, రెండెకరాల భూమి ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి మార్చి 12వ తేదీన విజయవాడలో మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని: పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# నారీ లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**● వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**



**రాయచోటి బ్యూరో మార్చి 08(తెలుగు వెలుగు):** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఎక్కడ స్త్రీలు పూజింప బడతారో అక్కడ దేవతలు నడియాడుతారు అనేది సత్యమన్నారు. స్త్రీ లేనిదే జీవం, గమనం, సృష్టి లేవన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలని, సమాజంలో గౌరవంగా బతకాలని,మహిళలందరి ముఖంలో చిరునవ్వు ఉండాలని, పురుషులతో సమానంగా రాణించాలని, అద్భుతాలు సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు. మహిళా సాధికరికత కోసం ప్రతి ఒక్కరమూ కృషి చేద్దామన్నారు. ఈ సందర్భంగా నారీ లోకానికి శ్రీకాంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.జగన్ పాలనలో మహిళలకు అగ్రతాంబూలం వెల్లివిరిసినమహిళా సంక్షేమం మహిళలను సగర్వంగా తలెత్తుకుని పనిచేసే స్థాయికి తీసుకెళ్లిన జగనన్నడ్వాక్రా అక్క చెల్లెమ్మల జీవితాలలో వెలుగులు నింపిన జగన్ హయాంలోని వైఎస్ఆర్ ఆసరా, చేయూత,సున్నా వడ్డీ, బ్యాంకు లింకేజీ రుణాలుఅమ్మ కడుపులోని బిడ్డ మొదల చేతులుడిగిన అవ్వ వరక ప్రతి ఒక్కరి అవసరాలను గుర్తించిఅందుకు తగ్గ పథకాలను గత జగన్ ప్రభుత్వం అమలు చేసింది.మహిళలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నమ్మి, దాదాపు ప్రతి పథకంలోనూ మహిళలనే లబ్దిదారులుగా గుర్తించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసే,మహిళా సాధికారతను సాధించేందుకు కృషి చేసారు.మహిళలకు ఏమాత్రం గౌరవం తగ్గకుండా రాజకీయ, ఆర్థిక, సామాజిక, అన్ని రంగాలలో వారికి గతంలో జగన్ ప్రభుత్వం కల్పించిన అవకాశాలు అనిర్వచనీయం. మహిళలు ఎక్కడ పూజింప బడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని మనుస్మృతి ఆధారంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ కృషి చేశారు. రాష్ట్రంలోని మహిళలకు ప్రతి అంశంలోనూ పెద్దపీట వేశారు.చారిత్రాత్మక బిల్లు ద్వారా అన్ని రంగాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి వారికి గౌరవస్థానం కల్పించారు. విప్లవాత్మక మార్పులతో, సంస్కరణలుతో మహిళలకు లబ్ధిచేకూర్చారు.పొదుపు సంఘాల అక్కా చెల్లెమ్మలుకు వైఎస్ఆర్ ఆసరా, చేయూత, సున్నావడ్డీ, బ్యాంకు లింకేజీ, ఈబీసీ నేస్తం, కాపునేస్తం, ఇళ్ల పట్టాలు ఇలా అన్ని పథకాలు అక్క చెల్లెమ్మలకే దక్కడం గర్వించదగ్గ విషయం.మహిళా సంఘ సభ్యులందరూ లక్షాధికారులు, కోట్లాధికారులుగా అభివృద్ధి చేయాలన్న ఆకాంక్షతో గత జగన్ ప్రభుత్వం కృషి చేసింది. నవరత్నాలు వంటి అనేక పథకాలలో 90 శాతానికి పైగా మహిళలనే లబ్దిదారులుగా గుర్తించడంతో ప్రతి ఇంటిలో మహిళకు అత్యంత ప్రాధాన్యత పెరగడానికి గత జగన్ ప్రభుత్వం కృషి చేసింది.మహిళలకు రక్షణ కవచంగా దిశ చట్టాన్ని చేశారు.మహిళల భద్రత, సంక్షేమం, పురోభివృద్ధి సాధించేదిశగా విస్తృత చర్యలును గత ప్రభుత్వం తీసుకుంది.

# కప్పట్రాళ్ల మహిళలు దేశానికి ఆదర్శం అవ్వాలి: ఆకె రవికృష్ణ ఐపీఎస్

**దేవనకొండ మార్చి 08(తెలుగు వెలుగు):** ఒకప్పటి ఫ్యాక్షన్ గ్రామమైన కప్పట్రాళ్ల మహిళలు దేశానికి ఆదర్శం అవ్వాలని ఐపీఎస్ ఆకె రవికృష్ణ అన్నారు. శనివారం కప్పట్రాళ్ల గ్రామంలోని తానా శ్రీ శక్తి భవనంలో సే ట్రీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఈగల్ అధిపతి ఆకె రవికృష్ణ గ్రామాన్ని దత్తత తీసుకొని పది సంవత్సరాలు అయింది అని, మొదట్లో ఒకటి,రెండు ఉన్న పొదుపు సంఘాలు నేడు 100 సంఘాలుగా ఏర్పడి నేడు వెయ్యి మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు అన్నారు. ఈ సందర్భంగా వర్చువల్ గా ఐజి ఆకె రవికృష్ణ మహిళలతో మాట్లాడుతూ కప్పట్రాళ్ల గ్రామ పొదుపు మహిళలు ఆర్థికంగా బలోపేతమై దేశానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రతి ఒక కుటుంబంలో రెండు నుంచి మూడు జీవనోపాదులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి తల్లి పిల్లలను బాగా చదివించుకోవాలని కోరారు, ఆయన సతీమణి ఆకె పార్వతి దేవి మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదిగి వారి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలన్నారు. గ్రామంలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా 50 లక్షలు మరియు గ్రామ జ్యోతి మహిళా నిధి ద్వారా 5 లక్షల రుణాలు 10 సంఘాలకు చెక్కుల ద్వారా మంజూరు చేశారు. ఈ సందర్భంగా మహిళలు కేక్ కట్ చేసి పంచుకొని ఆనందం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఏపీజీబీ మేనేజర్ బాలాజీ నాయక్ , సే ట్రీస్ ప్రోగ్రామ్ మేనేజర్ బి నారాయణ, సే ట్రీస్ సిబ్బంది వి సుంకన్న, కె మద్దయ్య, గ్రామ ఐక్య సంఘం లీడర్లు విజి భవాని, హనుమంతమ్మ, ఫక్రుబి,రాములమ్మ, సిబ్బంది సరిత, రాజేశ్వరి, ఫర్జానా మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# వరల్డ్ వుమెన్స్ డే సందర్భంగా విజేతలను సన్మానించిన దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్

**మైదుకూరు మార్చి 08(తెలుగు వెలుగు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కడప జిల్లా లోని దువ్వూరు మండల వ్యాప్తంగా గత వారం రోజులుగా సిబ్బంది తో కలిసి దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్ మహిళల కు విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాస పోటీలు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, శనివారం రోజు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు జశ్విక (ఎస్.పి.ఆర్. హై స్కూల్, దువ్వూరు), సి. నిహారిక (శిరిడి సాయి హై స్కూల్, దువ్వూరు), డి. ఉన్ని హబీబా (జ్ఞాన జ్యోతి మార్థోమా స్కూల్, బయనపల్లె), టి. గంగోత్రి (శ్రీ శంకర హై స్కూల్, గుడిపాడు) లకు ప్రత్యేక సత్కారం నిర్వహించారు, అలాగే వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళా పోలీసులు కే మాధవి (జి.ఎం.ఎస్.కే, కానగూడూరు), శ్వేత (జి.ఎం.ఎస్.కే, దువ్వూరు), విజయకుమారి (జి.ఎం. ఎస్.కే, నీలాపురం) లకు ఎస్ఐ వినోద్ కుమార్ సిబ్బంది తో కలసి వారికి గౌరవ పురస్కారాలను అందజేశారు,ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రతినిధులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా మృత్యుంజయ హెూమం



**ప్రొద్దుటూరు మార్చి 08(తెలుగు వెలుగు):** పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శనివారం ప్రాతః కాలం నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుం జయ మహా హెూమాలు జరిగాయి. ఆలయ ఈ.ఓ. కే.రామ చంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు, అర్చక స్వాముల బృందం పాల్గొన్నారు.

# మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



**ఆదోని మార్చి 08(తెలుగు వెలుగు):** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, రాజకీయాల్లో వారికి 60 శాతం రిజర్వేషన్లు కల్పించి నామినేటర్ పదవులు ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, వైయస్ఆర్సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ, ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి లు అన్నారు. శనివారం కర్నూలు జిల్లా ఆదోనిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మహిళలను ఉద్దేశించి వారు మాట్లాడారు. మహిళలు సొసైటీతో అన్ని రంగాల్లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కర్నూలు కార్పొరేటర్ శ్వేతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి మార్చి 08(తెలుగు వెలుగు):** యాడికి మండలం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీ లో ఉన్న అగాపే ఆశ్రమంలో మంజుల రాముడు భార్య వెంకట లక్ష్మమ్మ వారి కుమారుడు మంజుల హరిప్రసాద్ 9వ వర్ధంతి ని జ్ఞాపకం చేసుకొని, ఆశ్రమంలో అన్నదానం చేయాలని ఆశతో కుటుంబమంతా కలిసిఅగాపే ఆశ్రమంలో ఉన్న వారందరికీ భోజనాలు సిద్ధపరచుకొని అన్నదానం చేశారు పెద్ద కుమార్తె మల్లేశ్వరి చిన్న కుమార్తె మణికుమారి అల్లుడు దుర్గాప్రసాద్ తమ్ముడు మంజుల మహేష్ బంధుమిత్రులు పాల్గొన్నారు ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు





## ప్రతి ఇంట్లోనూ మహిళలు అభ్యున్నతితో ముందుకు సాగాలి

### - మహిళా చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

**పత్తికొండ మార్చి 08(తెలుగు వెలుగు):** ప్రతి ఇంట్లోనూ మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అభివృద్ధి చెంది ముందుకు సాగాలని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇన్చార్జి జడ్జి రాహుల్ అంబేద్కర్ అన్నారు. శనివారం కర్నూలు జిల్లా పత్తికొండ జేసీజీ కోర్టులో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం, నావిజ్ఞాన సదస్సు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేటి పోటీ ప్రపంచంలో పురుషులకు పోటీగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారు అన్నారు. మన దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, క్రీడల్లో పీవీ సింధు, చెస్ లో కోనేరు హంపి ఇలా అనేకమంది మహిళలు ఎంతో అభివృద్ధి చెందారని అన్నారు. ప్రతి తల్లి తమ పిల్లల్లో ఆడపిల్లలను బాగా చదివించి వృద్ధుల్లోకి వచ్చేలా ప్రోత్సహించాలని కోరారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రంగస్వామి, ప్యానల్ న్యాయవాదులు సూరజ్ నబి, అశోక్ కుమార్, న్యాయవాదులు కృష్ణయ్య రమేష్ బాబు, పాల్గొన్నారు.

## లోకదాలత్‌లో రాజీ కాబడి కేసులు సత్వరం పరిష్కరం



**పత్తికొండ మార్చి 08(తెలుగు వెలుగు):** రాజీ కాబడే పరిష్కార దశలో ఉండే కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించు కునేందుకు ఎంతో వీలు ఉంటుందని పత్తికొండ జెసిజె కోర్టు ఇన్చార్జి జడ్జి రాహుల్ అంబేద్కర్ అన్నారు. శనివారం కర్నూలు జిల్లా పత్తికొండ జెసిజె కోర్టులో నిర్వహించిన జాతీయాలు లోక్ అదాలత్ లో ఆయన పరిష్కారానికి అవకాశం ఉండే సివిల్, క్రిమినల్, ఎక్సైజ్, ఎస్ టి సి లాంటి మొత్తం 400కు పైగా కేసులను పరిష్కరించారు. లోకదాలకును తక్షిధాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మై రాముడు,శ్రీకాంత్ రెడ్డి, నరసింహయ్య ఆచారి, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మస్తర్యంతో ముందుకు సాగితే అభివృద్ధి

### - న్యాయ సేవా సదన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కర్నూల్ మార్చి 08(తెలుగు వెలుగు):** మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే అభివృద్ధి చెందుతారని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు జి. కబర్ధి అన్నారు. శనివారం కర్నూల్ నగరంలోని స్థానిక జిల్లా కోర్ట్ ఆవరణలో గల న్యాయ సేవా సదన్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యరంలో ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కుని నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు జి. కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షుడు ఎం.వెంకట హరినాథ్, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి భూపాల్ రెడ్డి గారు, ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మి రాజ్యం , ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జోష్ణ దేవి, ఎక్సయిజ్ కోర్ట్ న్యాయమూర్తి సరోజనమ్మ పాల్గొన్నారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జడ్జి మాట్లాడుతూ మహిళ దినోత్సవం విశిష్టత, మహిళల యొక్క ప్రాముఖ్యతను వివరించారు, అలాగే మహిళలు నేటి సమాజంలో జరుగుతున్న అరాచకాలు దృష్టిలో ఉంచుకొని ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని, అలాగే మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తే దేశం ఎంతగానో పురోగతి సాధిస్తుందని అన్నారు. అనంతరం జిల్లా జడ్జి మహిళా న్యాయ మూర్తు లైన లక్ష్మి రాజ్యం, జోష్ణ దేవి, సరోజనమ్మ లను ఘనంగా సన్మానించారు. అన్ని కోర్టు ల మహిళ సిబ్బంది పాల్గొన్నారు.




## మహిళలు సమాజంలో ఎదగడానికి స్వశక్తితో కృషి చేయాలి: ఆర్డీవో సాయిశ్రీ



**ప్రొద్దుటూరు మార్చి 08(తెలుగు వెలుగు):** మహిళలు సమాజంలో ఎదగడానికి స్వశక్తితో కృషి చేయాలని జమ్మలమడుగు ఆర్డీఓ ఆదిమూలం సాయి శ్రీ అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రొద్దుటూరు పట్టణంలోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ మరియు సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ, వికసిత ఫౌండేషన్, ఆధ్వర్యంలో మహిళా వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మహిళలు స్వయంగా ఎదగడం ద్వారా సమాజంలో ఒక గుర్తింపు ఏర్పడుతుందని వివరించారు. ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు, రాణి రుద్రమదేవి, కల్పనా చావ్లా తదితర నారీమణులు చరిత్రలో నిలిచిపోయారని వెల్లడించారు. ప్రొద్దుటూరు డిఎస్పి భావన మాట్లాడుతూ స్త్రీలు సమాజంలో మంచి గుర్తింపు సాధించడానికి చదువు ఒక విలువైన అస్త్రంగా వినియోగించుకోవాలి అని తెలిపారు. ఉన్నతమైన చదువులు చదవడం ద్వారా మహిళలకు మంచి అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ స్టేట్ టాక్సస్ షేక్ సుమయ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల పైన ప్రతి ఒక్కరు స్పందించి మార్పు వచ్చే విధంగా కృషి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఇంటిలో పిల్లలకు మంచి చెడు తెలియజేసే విషయాలపైన తల్లి మొదటి గురువు కావాలని అన్నారు. తల్లి మాటలు ద్వారా ఇంటిలో పిల్లలు మార్పు చెందుతారని అన్నారు. మహిళలు ఎలాంటి పరిస్థితులలోనైనా ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. ట్రైనీ డిఎస్పి భవాని మాట్లాడుతూ సమాజంలో లింగ భేదాలు లేకుండా ఆడపిల్లలను పెంచినప్పుడు సరైన మహిళా సమాజం ఏర్పడుతుందని అన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో పని చేయడం ద్వారా తమకు ఒక నమ్మకం ఏర్పడుతుందని అన్నారు.ఒంటేరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహిళలు ప్రస్తుత సమాజంలో వంటింటికి పరిమితం కాకుండా బయట ప్రపంచంలోకి రావాలని పిలుపునిచ్చారు. మహిళలు సామాజిక సేవా రంగాలలో రాణించడం ద్వారా మెరుగైన సమాజాన్ని సృష్టించేందుకు వీలు అవుతుందని అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ సామాజిక, సేవా రంగాలలో విశిష్ట సేవలు అందించిన పలువురు మహిళలకు మెమెంటోలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి , వికసిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి సెక్రటరీ శూలం ప్రసాద్, సావిత్రి నెహ్రూ యువ కేంద్రా సభ్యులు భారతి రజియా రవి డాన్సర్ మహి పాల్గొన్నారు.

## రాణి తిరుమల దేవి కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**ప్రొద్దుటూరు మార్చి 08(తెలుగు వెలుగు):** స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, ముఖ్యంగా దేశ అధ్యక్షురాలు మొదలుకొని ముఖ్య మంత్రులుగా మహిళలు అనేక రాష్ట్రాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని, కావున ప్రతి ఒక్క విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనపరచి ఉన్నత స్థానాలకు వెళ్లే దానికి ప్రయత్నం చేయాలని తెలియజేస్తూ మహిళా సాధికారిక సాధించే దిశగా ప్రతి ఒక్కరు స్వయం కృషితో ఆత్మ విశ్వాసముతో ముందుకు వెళ్ళినట్లయితే అన్ని రంగాల్లో మహిళలు ముందు ఉంటారని అలాగే ఏ సమస్య వచ్చినా తట్టుకొని ఎదిరించి ముందుకు పోగల సామర్థ్యాన్ని పొందగలరని ఈ సందర్భంగా కొనియాడారు. కళాశాల ఆంగ్ల ఉపన్యాసకులు అమృత లక్ష్మి ఉమామహేశ్వరిలు, జంతు శాస్త్ర ఉపన్యాసకులు వరలక్ష్మి, కంప్యూటర్ అధ్యాపకులు రెహనా జంతు శాస్త్ర బోధకులు దివ్య, ఫిజిక్స్ అధ్యాపకులు సురేఖ వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు అనే అంశాలను తెలియజేశారు. అలాగే కళాశాల అధ్యాపకులు నాగరాజు, సాయి, వినోద్, ఇస్మాయిల్, విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, కళాశాల డైరెక్టర్ సుబ్బరాయుడు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే రహదారిని వనిపెంట గ్రామంలో నుండే తీసుకెళ్లాలి: ఏవి.రమణ



**మైదుకూరు మార్చి 08(తెలుగు వెలుగు):** బెంగుళూరు విజయవాడ నూతన జాతీయ రహదారి వనిపెంట గ్రామం మీదుగా అభివృద్ధి దిశగావెళు తున్న మైదుకూరు టు పోరుమామిళ్ల టూవే నేషనల్ హైవే రహదారిని గ్రామ బయట స్మశానాల మీదుగా, మైదుకూరు ఎర్ర చెరువుకు అటవీ ప్రాంతం నుంచి నీరు వచ్చే గోడేరు వంక పైన ప్రమాదకర బైపాస్ రహదారిగా కాకుండా వనిపెంట గ్రామంలో నుంచే అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను, నేషనల్ హైవే అధికారులను కోరారు. ఈరోజు వనిపెంట గ్రామంలో గ్రామ ప్రజలు, రైతులు సమావేశానికి రమణ గారిని ముఖ్య అతిథిగా పిలవడంతో హాజరైన రమణ మాట్లాడుతూ అభివృద్ధి దిశగా మైదుకూరు నుండి పోరుమామిళ్ల వరకు అన్ని గ్రామాలలోనే రోడ్డు వరకు జరుగుతున్నదని అయితే వనిపెంట గ్రామంలో రోడ్డుకు సరిపడా 90 శాతం ప్రభుత్వ స్థలం ఉన్న మిగిలిన 10% శాతం స్థలం గ్రామ ప్రజలు వ్యతిరేకించకున్న కూడ నేషనల్ హైవే అధికారులు వనిపెంట గ్రామం మీదనే ప్రత్యేక శ్రద్ధ చూపి గ్రామ వెలుపల రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవడం సరికాదని రమణ అన్నారు, సమావేశంలో సమస్య పరిష్కారం కొరకు దశల వారి నిరసన కార్యక్రమాల్లో భాగంగా తొలివిడతగా గ్రామ బయట రహదారి నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ సమస్యను రాతపూర్వక వినతి తో గ్రామ రైతులు ,ప్రజలతో సంతకాల సేకరణ సేకరించి వినతిని ఈనెల 10వ తేదీన గ్రామ పెద్దలతో కలిసి జిల్లా కేంద్రమైన కడపలోని నేషనల్ హైవే జిల్లా ప్రధాన అధికారి గారికి సమస్యను వివరించి వినతి పత్రాన్ని అందజేస్తారని ఈ సందర్భంగా అధికారుల నుంచి వచ్చే సమాధానంతో తదుపరి కార్యక్రమాల వివరాలను తెలియజేస్తామన్నారు, ఈరోజు జరిగిన సమావేశంలో రైతు సేవాసమితి మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు, జిల్లా సమితి సభ్యులు మూలే రామాంజనేయరెడ్డి, గ్రామ రైతులు, పెద్దలు కట్టారు వీరన్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, భూమిరెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క మహిళా ధ్కైర్యం, సహనం, సమయస్ఫూర్తితో ముందుకు నడవాలి



**ప్రొద్దుటూరు మార్చి 08(తెలుగు వెలుగు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్జీవో హోమ్ లో ప్రొద్దుటూరు తాలూకా పరిధిలోని మహిళా ఉద్యోగులు బారి ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిథిలుగా డాక్టర్ సురేఖ, ఎన్జీవో ప్రెసిడెంట్ రఘురామిరెడ్డి పాల్గొన్నారు. అధ్యక్షులుగా మహిళా విభాగం అధ్యక్షురాలు జయమ్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమం అంతటికి ముందు ఉండి నడిపించిన రఘురామిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తదుపరి ముఖ్య అతిధి డాక్టర్ సురేఖ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళా ధ్కైర్యం, సహనం, సమయస్ఫూర్తితో ముందుకు నడిచి సమస్యలు సాధించు కోవాలని, ఈనాడు ఉద్యోగిని అన్నిరంగాలలో పురుషులకు తగ్గకుండా రాణిస్తూ దేశాభివృద్ధి లో తోడ్పడుతూ ఉన్నారని, ఇంకా పైలట్ గా, ట్రైన్ డ్రైవర్ గా, వెహికల్ డ్రైవర్ గా కూడా ఇలా అన్ని రంగాల్లో ఇంకా ముందుకు వెళ్లాలని కోరారు. తదుపరి రఘురామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా ఉద్యోగిని ఏదైనా సమస్య వచ్చినప్పుడు నిరుత్సాహం చె%శీ%దకుండా ధ్కైర్యంగా ముందుకు వస్తే తాము కూడా సహాయం అందిస్తామని, ఒక మహిళ తల్లిగా, అక్కగా, చెల్లి గా, వదినె గా,భార్య గా కూతురు గా ఏ కోవ లో చూసిన మహిళ కు పురుషుడు ఋణం తీర్చ లేరని కొనియాడుతారు మహిళలు అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి మహిళావిభాగం కన్వీనర్ రషియా బేగం, ఎన్జీవో వైస్ ప్రసిడెంట్ జయంతి కుమారి, ఎన్జీవో కార్యదర్శి రామ సుబ్బయ్య మాట్లాడారు. అనంతరం ముఖ్య అతిథి సురేఖ, మహిళా విభాగం చైర్మన్ జయమ్మ, జయంతి లను ఎన్జీవో సభ్యులు సన్మానించారు. అనంతరం కృతజ్ఞతగా మహిళా విభాగం సభ్యురాలు రఘు రామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సహ అధ్యక్షులు సదాశివ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ లు మధు, శివ రామానుజ, నాగరాజు , ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రభంజన, జాయింట్ సెక్రటరీ నాగార్జున, ఉమా మహేశ్వర రెడ్డి , ఆయుష విబాగం మహేష్, మహిళా జాయింట్ సెక్రటరీ సంధ్య రాని పాపిరెడ్డి,నాయక్,ప్రభాకర్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు, రాజు పాలెం, కామనూరు, ప్రొద్దుటూరు టౌన్ మహిళా ఉద్యోగులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు



**కడప మార్చి 08(తెలుగు వెలుగు):** శనివారం కడపలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని మాజీ మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలమ్మ, మాజీ నగర మహిళా అధ్యక్షురాలు నాగరత్న గౌడ్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి హాజరయ్యి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారనిబీ వారికి ప్రత్యేక స్థానం ఉందని ఎల్లవేళలా వారిని గౌరవించాలని విజయ జ్యోతి కోరారు.. మహిళలు సున్నితమైన వారు కష్టమైన పనులు చేయలేరు అన్నది ఇంతవరకు ప్రజల్లో ఉన్న నమ్మకం కానీ ఇటీవల కాలంలో ఆ అభిప్రాయం చెల్లా చెదిరిపోయిందన్నారు. ఇంటి నుంచి మింటి వరకు అవకాశాలను అందిపుచ్చుకుంటూ అన్నింటతానై దూసుకుపోతుందన్నారు మగువ. అబ్బురపరిచే విజయాలతో అందరి అభినందనలు అందుకుంటుందన్నారు వనిత. అనిర్వచనీయ పాత్రలో, అంతులేని ఆత్మవిశ్వాసంతో తనకు తానే సాటిగా, పోటీగా ముందుకు సాగుతోంది నేటి మహిళ . భూమిని చీల్చి పంటలు పండించడం నుంచి ఆకాశంలో రివ్వుమని విమానాలు నడపడంలో కూడా ప్రతిభ చూపుతున్నారు. కొలిమి పనులు, కాకీ దుస్తులు ఉద్యోగాల నుంచి రైలు పైలెట్లుగా, ఆర్టీసీ కండక్టర్లుగా రాణిస్తున్నారు అన్నారు. కొన్నిచోట్ల తమకు మాత్రమే గల సున్నితత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రత్యేకతలు చాటుకుంటున్నారు. దేంట్లో అయినా తగ్గేదెలా అంటున్నారు. వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా పోస్టర్ విడుదలవక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన పెంచడానికి మైనారిటీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్ సిద్ధం చేసిన గోడపత్రికలను శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి విడుదల చేశారు. పోస్టర్ విడుదల సందర్భంగా, వక్ఫ్ చట్ట సవరణ వల్ల మైనారిటీ హక్కులు హరించబడుతున్నాయని, దీని వెనుక ఉన్న గోప్య లక్ష్యాలను ప్రజలు గుర్తించి నిరసన వ్యక్తం చేయాలని విజ్ఞప్తి చేశారు. మహిళా దినోత్సవ సందర్భంగా గంగా భవాని పాఠశాల ప్రధాన అధ్యాపకురాలు మేరీ, హిందీ ఉపాధ్యాయురాలు పుష్పకుమారి గాంధీనగర్ హై స్కూల్ వారిని ఈ సందర్భంగా మహిళా నాయకురాలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షులు అఫ్జల్ ఖాన్, పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, మైనార్టీ క్రిస్టియన్ జిల్లా అధ్యక్షురాలు పిడి సంజయ్ కాంత, తులసి (ప్రొద్దుటూరు), సుబ్బమ్మ, సంతోషమ్మ, మామిళ్ళ బాబు, అబ్దుల్ సత్తార్, మల్లెం విజయభాస్కర్, కదిరి ప్రసాద్ గౌడ్, రఫీఖ్ ఖాన్, సయ్యద్ గౌస్ పీర్, సిరాజుద్దీన్, ముబారక్, చిన్న కుల్లాయప్ప, ఆసిఫ్ ఖాన్, కమల్ భాష, హమీద్ ఖాన్, రాహంతుల్లా ఖాన్, శీలం గంగయ్య, జహూర్ పాల్గొన్నారు.

## పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలి




**ప్రొద్దుటూరు మార్చి 08(తెలుగు వెలుగు):** పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ప్రముఖ గైనకాలజిస్ట్ వల్లంకొండు అనూష పిలుపునిచ్చారు. శనివారం సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ విద్య, వైజ్ఞానిక, సామాజిక రంగాలలో మహిళలంతా మరింత చైతన్య వంతులై ముందుకు రావాలని, తద్వారా దేశభివృద్ధికి తొడ్పాడాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాలలో మగవారికి తీసిపోకుండా ముందు ఉండాలన్నారు. అలాగే మహిళలు ముఖ్యంగా వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్యధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు మాట్లాడుతూ మహిళల పట్ల చిన్నచూపు చూడక సమాజంలో ఆడ మగ సమానం అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారు అన్నారు. అలాగే సిర్డ్ సొసైటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పి సి పి ఎన్ డి టి యాక్ట్ గురించి అవగాహన కల్పించారు. పుట్టే బిడ్డ ఆడ మగ అని అడగడం చెప్పడం చట్టరీత్యా నేరం అన్నారు. అనంతరం డాక్టర్స్ ను సిర్డ్ ద్వారా మెమెంటో ద్వారా సన్మానించారు. అనంతరం పురవీదుల్లో ర్యాలీ తిరుగడమైనది. ఈ కార్యక్రమం లో సొసైటీ కార్యదర్శి ఒంటెద్దు చెన్నమ్మ, సభ్యులు రమణమ్మ, గంగభవాని మరియు వార్డ్ హెల్త్ సెక్రటరీ లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**మంగళగిరి మార్చి 08(తెలుగు వెలుగు):** టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మహిళలకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తరుపున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి యావత్ మహిళాలోకానికి అన్న ఎన్టీఆర్ తోబుట్టువుగా నిలిచారని తెలిపారు. మహిళల పేరిట ఇళ్ల స్థలాలు, పట్టాలు, రుణాలిచ్చారు. మహిళా పోలీసు స్టేషన్లు, ఫ్యామిలీ కోర్టులు, మహిళా కోర్టులు తెలుగుదేశం హయాంలో ఏర్పాటు చేసినవే అని అన్నారు. ఒక దళిత మహిళను అసెంబ్లీ స్పీకర్ నియమించడం ద్వారా పాలనా విధానాల్లో ప్రతిభకే ప్రాధాన్యత ఇస్తానని చంద్రబాబు నిరూపించారు. కుటుంబం బాగుండాలంటే ఆ ఇంట్లోని స్త్రీ ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా పురోగతి చెందాలని భావించిన మన చంద్రన్న డ్వాక్రా సంఘాలను నెలకొల్పి కోటిమంది మహిళల జీవితాల్లో వెలుగులు నింపారు. దీపం- 2 పథకం ద్వారా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏడాదికి 3 సిలిండర్లను ఉచితంగా కూటమి ప్రభుత్వం అందిస్తుంది. 2025 – 26 బడ్జెట్ లో దీపం-2 పథకాన్నికి రూ.2,600 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. దీపం పథకం కింద 90 లక్షల మందికి బుక్ చేసుకున్న 48 గంటల్లోనే నగదు జమ చేసినట్లు తెలిపారు. తల్లికి వందనం పథకానికి బడ్జెట్ లో రూ.9,407 కోట్లు కెటాయించడం జరిగిందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది చదువుకుంటుంటే అంతమంది పిల్లల చొప్పున తల్లి ఖాతాలో రూ.20 వేలు జమ చేయడం, ఉగాది పండగ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని చెప్పారు. నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఉద్యోగాలు, కళాలల్లో యువతులకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కేసనేని శ్రీ అనిత, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరు ఆషాబాల, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ముంచికలపూడి వైష్ణవి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి, మంగళగిరి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి వాసా పద్మ, మండల తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, నియోజకవర్గ తెలుగు మహిళా అధికార ప్రతినిధి యలమంచిలి పద్మజ, తాడేపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కాటాబత్తని నిర్మల, మద్దిసాని ఈశ్వరి,సారమేకల మాధవి, గడ్డిపాటి తులసి, ఉడత లావణ్య, మోతుకూరి సుజాత, సింహాద్రి బేబీ రాణి తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

# కీలకంగా మారిన మాజీమంత్రి వివేకా వాచ్‌మెన్ మృతి

- క్యాబినెట్ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు
- ప్రత్యేక డాక్టర్లతో రీపోస్టుమార్టం



**పులివెందుల మార్చి 08(తెలుగు వెలుగు):** మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రత్యక్ష సాక్షి రంగన్న మృతిపై అనుమానాలు ఉన్నాయని రంగన్న భార్య సుశీలమ్మ ఫిర్యాదు తో సి ఆర్ పి సి 170 సెక్షన్ కేసు నమోదు పులివెందుల పోలీసులు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుపై ఏపీ కేబినెట్‌లో రంగన్న మృతిపై మంత్రివర్గం డిజిపి ని పిలిచి వివరణ అలాగే ఈ కేసు ప్రత్యేక సిటీ ఏర్పాటు చేసి నిజాలు వెలికి తీసి నిందితులకు శిక్ష పడేలా చూడాలని ఆదేశించింది. క్యాబినెట్ ఆదేశాల తో డిజిపి హరీష్ కుమార్ గుప్తా వాచ్ మెన్ రంగన్న మృతిపై సమగ్ర విచారణ, కేసును దర్యాప్తు చేయడానికి సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీం) ఏర్పాటు ఏర్పాటు చేసి అత్యంత అనుమానాస్పద మృతిగా అనుమానిస్తూ ఆ కోణంలో ను, ముద్దాయిల ప్రమేయం ఏమన్నా ఉందా అన్న కోణంలో ను, సైంటిఫిక్ యాంగిల్ లో ను దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా శనివారం లయోలా డిగ్రీ కళాశాల సమీపంలోని రంగన్న సమాధి వద్ద మృతదేహాన్ని వెలికి తీసి పులివెందుల ఎమ్మార్వో మహమ్మద్ నజీర్ మరియు వీఆర్వోల ఆధ్వర్యంలో సిట్ బృందంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఐఓ సీఐ ఉల్లసయ్య, జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో మంగళగిరి ఫోరెన్సిక్ నిపుణుల వైద్య బృందం డాక్టర్ మౌనిక,డాక్టర్ దినేష్ ,తిరుపతి నుంచి ఎఫ్ఎస్ఎల్ టీం ముగ్గురు కడప నుంచి ముగ్గురు డాక్టర్లతో 8 మందితో కూడిన బృందం రంగన్న మృతదేహం నుంచి ఆర్గానిక్ ను సేకరించి ముద్ద దేహాన్ని పుచ్చు వేశారు. సేకరించిన ఆర్గానిక్ లను మంగళగిరి లోని ఫోరెన్సిక్ ల్యాబ్ కు తరలించారు. అత్యాధునిక పరికరాలతో నిపుణులైన వైద్యుల చేత సేకరించిన ఆర్గానిక్ లకు పరీక్ష చేసి సిట్ అధికారులకు నివేదిక ఇవ్వనున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐలు నరసింహులు, హాజీవల్లి, 4 ఎస్సైలు 10 స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ లు భద్రత నిర్వహించారు.

# బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జె సి అస్మిత్ రెడ్డి



**యాడికి మార్చి 08(తెలుగు వెలుగు):** యాడికి మండలంలో వెలసిన శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సర్కిల్లో పండ్ల వ్యాపారులతో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులతో వ్యాపారాలు ఎలా జరుగుచున్నవని వ్యాపారులతో ముచ్చటించారు. తిరుణాల సందర్భంగా కుంటలో ఏర్పాటు చేయనున్న జాయింట్ వీళ్ళు, బొమ్మల అంగళ్లు ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని కబడ్డీ పోటీలను వీక్షించి క్రీడాకారులను అభినందించారు. నేడు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జె.సి. అష్మిత్ రెడ్డి ఆశా వర్కర్లతో కేక్ కట్ చేయించి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరి రంగయ్య, వెలిగండ్ల ఆదినారాయణ, విజన్ స్కూల్ విశ్వనాథ్, గండికోట లక్ష్మణ్, సెల్ పాయింట్ చాంద్ భాషా, సుభాన్, పామిశెట్టి గోపి, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, జెసి అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అవయవాలులేని దివ్యాంగుల పెన్షన్ తొలగించడం అన్యాయం

- వేముల మండల వైఎస్సార్సీపీ నాయకులు సాంబశివారెడ్డి



**పులివెందుల మార్చి 08(తెలుగు వెలుగు):** రీవెరిఫికేషన్ పేరుతో అర్హులైన దివ్యాంగులకు అన్యాయం చేయరాదని, బోగస్ వికలాంగులను, అనర్హులను తొలగిస్తే దాన్ని స్వాగతిస్తామని, కానీ నిజమైన వికలాంగులకు ఎటువంటి అన్యాయం జరగరాదని, పెన్షన్లు కోల్పోయిన అర్హుల కొరకు తమ న్యాయపోరాటం కొనసాగిస్తామని వేముల మండల వైఎస్సార్ సీపీ కన్వీన నాగెళ్ల సాంబశివారెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం పులివెందుల నియోజకవర్గం కన్వీనర్ గా నియమితులైన చాగలేటి భాస్కర్ అభినందనసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగేళ్ల సాంబశివారెడ్డి, వ్యవసాయమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్పతో కలిసి అంతర్జాతీయ మహిళాదినోత్సవ కేక్ కట్ చేసి దివ్యా%శీ%గులైన మహిళలకు అందించారు. అనంతరం చాగలేటి భాస్కర్ తనతోటిదివ్యాంగులకు ఈసందర్భంగా హాట్ బాక్సులు, కూల్ వాటర్ క్యాన్లు తదితర గృహోపకరణాలను వితరణగా నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. తదనంతరం భాస్కర్ తదితరులు నాగేళ్ల సాంబశివరెడ్డిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందించారు. తరువాత స్థానిక వికలాంగులసంఘం ఆధ్వర్యంలో దివ్యా%శీ%గులు చాగలేటి భాస్కర్ కు ఘనసత్కారం చేశారు.ఈసందర్భంగా చాగలేటి భాస్కర్ మాట్లాడుతూ, అధికారంఉన్నా, లేకపోయినా, పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అవయవాలులేని దివ్యాంగుల న్యాయమైన సమస్యల పరిష్కారంకోసం తన వంతు రాజీలేని పోరాటం కొనసాగిస్తానని, తన అభ్యున్నతికి సహకరించిన తనగురువు సాంబశివారెడ్డి, వై ఎస్ ఆర్ సి పి అగ్రనాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి తదితరులకు జన్మజన్మల రుణపడి ఉంటానని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, చాగలేరు ఎంపీటీసీ వెంకటస్వామి, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య సునీల్, వైయస్సార్సీపి ఎస్సీ సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోళ్లభాస్కర్, ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణమూర్తి, సూర్యనారాయణ, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు అగ్రహారం రవి, షుకూర్, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఎమ్మెల్యేలు అప్పులపాలె: మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు మార్చి 08(తెలుగు వెలుగు):** వైసిపి ప్రభుత్వంలో అరాచకంగా ఎమ్మెల్యేలు సంపాదించలేదని అందరూ చివరకు అప్పుల పాలయ్యారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వివరించారు. శనివారం స్థానిక దొరసానిపల్లె లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో జగనన్న ఇళ్ల పేరుతో తమ ప్రభుత్వం 3 చోట్ల 476 ఎకరాల 6 సెంట్ల భూమి కొనుగోలు చేసి రైతులకు నేరుగా 162,53,46,033 రూపాయల 60 పైసలను అందించిందని, కానీ ఈ భూములను తాను రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ప్రభుత్వానికి అధిక ధరలకు అమ్మానని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి గతంలో ఆరోపించడంతో పాటు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా విజిలెన్స్ విచారణ కూడా చేయించారని, విజిలెన్స్ వారు నేరుగా భూములు ప్రభుత్వానికి విక్రయించిన 200 మంది రైతులను నేరుగా విచారించి తాను ఎటువంటి పొరబాటు చేయలేదని తేల్చి నా కూడా ఎమ్మెల్యే విశ్రమించకా తనపై బురదజల్లే యోచన తో, ప్రజల ముందు తనను దోషిని చేసే దురుద్దేశముతో తిరిగి అసెంబ్లీ సాక్షిగా తాను 700 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినట్లు తెలిపారని వివరించారు. అసలు మొత్తం ఈ భూముల మొత్తం విక్రయ మొత్తమే 162 కోట్ల రూపాయలు అయితే 700 కోట్ల రూపాయల అవినీతి చేయడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఆయన అవివేకం చూస్తే నవ్వొస్తోందన్నారు. తనపై బురదజల్లేందుకు ప్రయత్నించడం సమంజసం కాదన్నారు. తాను 5 సంవత్సరాల తమ పాలన తర్వాత అప్పు లలో ఉండటం తమ నాయకుడు జగన్ పాలనకు, తన నిజాయితీకి నిదర్శనమని వివరించారు. ఎమ్మెల్యే ఇప్పటికైనా నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ జేష్టాది శారద, ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, మన్నె సత్యం, నాగేంద్ర, సుబ్బారెడ్డి, సోములవారిపల్లె పంచాయతీ వార్డు మెంబర్ గోటూరు వెంకటేష్, వైసీపీ నియోజకవర్గ బిసి అధ్యక్షుడు భీమునిపల్లె నాగరాజు, ప్రచార కమిటీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- జోన్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్




**రాయచోటి బ్యూరో మార్చి 08(తెలుగు వెలుగు):** ప్రతి మహిళ విద్యవంతురాలు కావాలి. అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డిలు అన్నారు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళల సందర్భంగా బేతల్ కాలనీ లో ఉండే దివ్యతేజ హైస్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయునిలకు సన్మానం చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి తెలిపారు అనంతరం ముఖ్యఅతిథిగా పాలోన్న అపుస్మ టౌన్ ప్రెసిడెంట్ యం.సుధాకర్ రెడ్డి , దివ్యతేజ హైస్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని, విద్య అనేది ప్రతి మహిళకు సత్తా గౌరవం ఆర్థిక స్వాతంత్రాన్ని అందించే శక్తివంతమైన ఆయుధమని, ప్రతి మహిళ మహిళల చట్టాలు , హక్కుల పైన అవగాహన కలిగి ఉండే తమ గమ్యాలను నిర్దేశించుకోవడానికి ధైర్యంగా ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్,డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర,కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,స్కూల్ డైరెక్టర్ శివశంకర్,ఉపాధ్యాయునిలు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**కర్నూలు మార్చి 08(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం నగరంలోని అమ్మ వృద్ధుల శరణాలయంలో కాంగ్రెస్ సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి వెంకట సుజాత ఆధ్వర్యంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వారికి పంచిపెట్టారు. అనంతరం వెంకట సుజాత మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకలను వృద్ధుల మధ్య జరుపు కోవడం ఆనందంగా ఉందని, తల్లిదండ్రులు దేవుడితో సమానమని, కూతుర్లైన, కొడుకులైనా వారి అత్త మామలను కానీ తల్లిదండ్రులను కానీ అనాధాశ్రమాలకు పంపకుండా చూసుకోవాలన్నారు. కరుణమ్మ ఆశ్రమ సిబ్బంది వృద్ధులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవ గుర్తింపు



## - అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జ్ఞాపకా అందుచేత

**పులివెందుల మార్చి 08(తెలుగు వెలుగు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ సేవలందించిన గాను పులివెందుల ఐసిడిఎస్ సెక్టార్ లోని ప్రాజెక్టు 1లో ఉన్న మోట్నూతులపల్లి అంగన్వాడి వర్కర్ బాల రామలక్ష్మకు ఉత్తమ సేవ గుర్తింపు ఇవ్వడం జరిగింది అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులను మరియు ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి వారికి మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి సబితా మరియు ఎమ్మెల్యే మాధవి రెడ్డి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదిత్య సింగ్ తో పాటు పలువురు మహిళా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ జ్ఞాపికను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి త్యాగాలు వృధాగా పోవని ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని అంతేకా కుండా ఇప్పుడున్న సమాజంలో మహిళ ఏ విషయంలోనూ తొక్కువ కాదని అన్ని రంగాలలో మహిళలు ఉన్నత స్థాయిలో ఉన్నారని భవిష్యత్తులో కూడా ఇలానే మహిళ లు అన్ని రంగాలలో ముందుకు రాణించాలని వారు ఆకాంక్షించారు పులివెందుల ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలత మరియు సూపర్వైజర్ మాభూని తో పాటు పలువురు సూపర్వైజర్లు పాల్గొన్నారు

# కారు బోల్తా బాలుడు మృతి

**రామాపురం మార్చి 08(తెలుగు వెలుగు):** రామాపురం మండలం రాయచోటి కడప ప్రధాన రహదారిపై పాలనగారిపల్లి వద్ద శనివారం ఉదయం జరిగిన కారు బోల్తా సంఘటనలో సంవత్సరం వయసుమ్మ చిన్నారి మృతి చెందగా మరి కొంతమంది గాయపడ్డారు వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రంకొండ మండలం గుర్రంకొండ టౌన్కు చెందిన పాలకొండ రాయుడు స్వామి వద్దకు పుట్టింటికల్లా కోసం కుటుంబ సభ్యులతో గుర్రంకొండ నుండి ఎపి03బిజెడ్ 7792 నెంబరు గల కారులో బయలుదేరి తిరుగు ప్రయాణంలో పాలనగారి పల్లె వద్దకు వచ్చేసరికి వాహనం డ్రైవర్ రాఫీ అనే వ్యక్తికి కుక్క అడ్డు రావడంతో దీని కుక్కను తప్పించబోయి నడుపుతున్న వాహనం ఫల్టీ కొట్టింది. ఈ సంఘటనలో " వాహనంలో ఐదు మంది ప్రయాణిస్తుండగా అందులో ఒక సంవత్సరం డు అబ్బాయి దర్శిత్ సాయి అను బాబు మరణించగా మిగిలిన నాగేష్, మౌనిక పూజిత అనేవారికి రక్త గాయాలు అయ్యాయినవి వారిని చికిత్స కొరకు దీని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ఆ చేస్తున్నట్లు రామాపురం ఎస్.ఐ. వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.



# పార్లమెంటులో రచ్చ కానున్న డీ లిమిటేషన్ !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో సెషన్ సోమవారం నుంచి జరుగనున్నది. ఈ సమావేశంలోనే పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ఇప్పటికే పలు అంశాలపై విపక్షాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వాటిని పార్లమెంట్ వేదికగా చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ప్రధానంగా జనగణన, అందులోనే కులగణన చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. జనగణన చేపట్టేందుకు ఇప్పటికే అధికార బిజెపి సానుకూల సంకేతాలు ఇచ్చింది. అయితే కులగణకు మాత్రం ససేమిరా అంటోంది. దేశంలో కులచిచ్చు రగల్చడం సరికాదని బిజెపి వాదిస్తోంది. నిజానికి ఇప్పుడున్న కాలంలో ఇంకా కులాల కుంపట్లు పట్టుకుని వేలాడుతా మంటే కుదరదు. తెలంగాణ, బీహార్‌లో కులగణన చేసినా పెద్దగా ఒరిగిందేమీ లేదు. కులాల ఓట్లను పొందేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా తప్ప మరోటి కాదు. మరో ముఖ్య విషయం నియోజకవర్గాల పునర్విభజన అంశం. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. .నాభా ఆధారంగా నియోజకవర్గాల గణన చేస్తే తాము నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. సీట్లు తగ్గవని అంటున్న బిజెపి..ఏ సీట్లు తగ్గవో స్పష్టంగా చెప్పడం లేదు. ఇప్పటికే తమిళనాడు సిఎం స్టాలిన్ దీనిపై యుద్ధం మొదలు పెట్టారు. దక్షిణాది రాష్ట్రాల సిఎంలకు లేఖలు రాసారు. తగ్గిన జనాభా కారణంగా నియోజకవర్గాల కుదింపు కుట్రలు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా దానికి కొనసాగింపుగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా పల్లవి అందుకున్నారు. సీట్ల తగ్గింపు జరగదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటున్నారు. అయితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిలో కూడా సీట్లు పెరుగుతాయా లేదా అన్నది బిజెపి స్పష్టం చేయడం లేదు. ఈ క్రమంలో సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఇది విపక్షాలకు ప్రధాన ఎజెండా కానుంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటివి రానున్న ఒకటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని బిజెపి పట్టుదలగా ఉంది. ఆ తరవాత జమిలి ఎన్నికలకు వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు రాజకయీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికే జమిలి ఫీవర్ పట్టుకుంది. జమిలి ఎన్నికలు జరిపి తీరుతామన్న పట్టుదలలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇది



ప్రజాస్వామ్యానికి విఘాతం అని విపక్షాలు ఇప్పటికే వాదిస్తున్నాయి. ఎందుకంటే వారికి నిరంతర ఎన్నికల ప్రక్రియ ఉంటేనీ జీవితం గగడవదు. అయితే జమిలి ఎన్నికలతో వచ్చే నష్టం లేదు. తరచూ ఎన్నికల వల్ల దేశ ఖజానాకు బొక్క పడుతోంది. అలాగే రాజకీయ నాయకులు నిత్యం ఎన్నికలతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ప్రజా సమస్యలు ఎన్నికల గాలికి కొట్టుకు పోతున్నాయి. దేశాన్ని గాడిలో పెట్టాలంటే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ మోడీ ప్రభుత్వం చేయగలుగుతుందా..అంతటి చిత్తశుద్ది ఉందా అన్నది చూడాలి. ప్రధానంగా జమిలికి ముందే దేశ జనాభా గణన జరగాలి. దీంతోపాటే ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి తీసుకుని రావాలి. ఎవరెన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా, రాజకీయ పోరాటం చేసినా..దేశానికంతటికీ ఒకేదేశం, ఒకే చట్టం అమల్లోకి రావాలి. అలాగే ప్రధానంగా పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాలి. ఇందులో కులమతాలకు తావులేకుండా చేయాలి. ఇవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజక వర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది.

దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్లసంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ,లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సీట్లు పెరిగితే తమకు ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే రాజకీయ పదవులను తగ్గించే పని కూడా చేపడితే మంచిది. రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో పాటు శాసనమండలులు కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయి. వీటిని శాశ్వతంగా ఎత్తేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితం కాకుండా లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను కూడా పెంచాలని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎందుకంటే ఎన్ని సీట్లు పెంచితే అన్ని విధాలుగా లబ్ది పొందేది కేవలం రాకజీయ పార్టీలు మాత్రమే. దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి 2025లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఇకపోతే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని ఆమోదించారు. దీనికి జనాభగణను లింక్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో జనగణన కీలకంగా ఉంది. 2023లో ఈ బిల్లు 106వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది. సార్వత్రక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం జనగణన పూర్తయిన వెంటనే దాన్ని అమల్లోకి తీసుకుని వస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో కూడా పొందుపరిచింది. అందుకే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావాలంటే కచ్చితంగా జనగణన జరిగితీరాలి. అప్పుడే మహిళల దశాబ్దాల కల సాకారమవుతుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. మహిళా రిజర్వేషన్ల ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన మహిళలు చట్టసభల్లోకి ప్రవేశించేం దుకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయి.



## జనగణనతో తేలనున్న అసలు జనాభా

**● జనాభా ప్రాతిపదికన ప్రణాళికలు అవసరం**

**న్యూఢిల్లీ,మార్చి8:** మన దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. మళ్లీ 2021లో జనగణన జరగాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా పడింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం 2025 మొదటి త్రైమాసికంలో జనగణన ప్రారంభం కానున్నది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికత, డిజిటల్ గవర్నెన్స్ వల్ల ఏడాదిలోగా పక్రియ సమర్థవంతంగా పూర్తవుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. సకాలంలో జనగణన పూర్తయితే దేశంలో జనాభా సంఖ్య తేలనుంది. అందులో స్త్రీపురుష జనాభా వివరాలు వస్తాయి. దీని ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతోపాటే నియోజకవర్గాల పునర్విభజనకు కూడా మార్గం సుగమం అవుతుందని రాజకీయ పార్టీల ఆశగా ఉంది. ఎలాగూ జనగణన తప్పదు కనుక అనేక కీలక అంశాలపైనా శాశ్వత నిర్ణయాలు తీసుకోవాల్సిన అసవరం ఉంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకుని అవసరమైన మేరకు రాజ్యాంగ సవరణలను ఆమోదించుకోవాలి. ఒకేదేశం ఒకేచట్టం ఇందులో ప్రధాన మైనది. జనాభా నియంత్రణ కూడా అంతే ప్రధానమైనది. వనరులు తగ్గిపోతున్న క్రమంలో జనాభా నియంత్రణ లేకుండా సాగితే దేశంలో అరాచకం ప్రబలే ఆస్కారం ఉంది. దీనిని గమనించి కేంద్రం చర్యలు తీసుకుంటే మంచిది.అలాగే కాంగ్రెస్ పార్టీ కులగణనతో దేశంలో విభజన రాజకీయాలు చేస్తోంది. దీనిపైనా స్పష్టత రావాల్సి ఉంది. కులాలను పక్కన పెట్టేలా కఠిన రాజ్యాంగ చర్యలకు ఉపక్ర మించాలి. కులాల పేరుతో దేశాన్ని చీల్చే ప్రక్రియ సరైనది కాదు. ఆధునిక సమాజంలో ఇంకా కులాలను పట్టుకుని వేళ్లాడడం కూడా అంతమంచిది కాదు. ప్రజల్లో ఆడా,మగా, ఉన్నవారు, లేని వారు అన్న విభజన రేఖలు మాత్రమే ఉండాలి. వాటి ఆధారంగానే అన్ని రకాల ప్రయోజనాలు, కార్యక్రమాలు అమలు కావాలి. మొత్తంగా పదేళ్లుగా ఈ అంశాలపై ఊరిస్తూ వచ్చిన మోడీ ఇప్పటికైనా కఠిన నిర్ణయాలతో ముందుకు సాగితేనే దేశంలో అలజడి లేకుండా ప్రశాంతంగా సాగగలదు. జనాభ నియంత్రణ కేవలం హిందువులకే అన్న పద్దతిలో సాగడం మంచిపద్దతి కాదు. ఇకపోతే జమిలి ఎన్నికలకు ముందే జనాభా గణన చేపట్టాలి. దేశంలో ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థలను రద్దు చేయాలి. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఎంపిటిసిలు, జడ్పీటీసీల వ్యవస్థలను ఎత్తేయాలి. పంచాయితీలకే గ్రామాల అభివృద్ధి బాధ్యతను చట్టబద్ధంగా అప్పగించాలి. కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా..అవి సక్రమంగా వినయోగించడం లేదు. దీంతో గ్రామాలు ఏమాత్రం అభివృద్ధి చెందకుండా వట్టి పోతున్నాయి. ఇకపోతే వచ్చే ఏడాది జనగణన పక్రియను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పలు అంశాలు తెరపైకి వస్తున్నాయి. అందు లో ఒకటి మహిళా రిజర్వేషన్ చట్టం కాగా, రెండోది లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశం. వీటిపై స్పష్ట రావాల్సి ఉంది. ఈ పార్లమెంట్ సమావేశాల్లో వీటిపై చర్చకు బిజెపి సిద్దంగా ఉందా లేదా అన్నది ముఖ్యం.

## సినీ, నిజ జీవితంలో వారి పాత్ర మరువలేను

**● మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చిరు**

**హైదరాబాద్,మార్చి8:** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిరంజీవి తన సినీ జీవితంలో భాస్గవాములుగా ఉన్న హీరోయిన్‌లకు, నిజజీవితంలో అసలు హీరోయిన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మెగా ఉమెన్స్ పేరుతో స్పెషల్ ఇంటర్వ్యూ విడుదలైంది. అమ్మ అంజనాదేవి, సోదరీమణులు, సోదరుడు నాగబాబుతో చిరంజీవి ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తన జీవితానికి సంబంధించి ఎన్నో విశేషాలు పంచుకున్నారు.చిన్నతనం నుంచి మా తల్లిదండ్రులు మాకు స్వేచ్ఛను ఇచ్చారు. సినిమాల్లోకి వెళ్తానంటే కాస్త భయపడినప్పటికీ కాదని మాత్రం చెప్పలేదు. వాళ్లు ఇచ్చిన స్వేచ్ఛ వల్లే మరింత బాధ్యతాయుతంగా ముందుకుసాగాను. షూటింగ్స్‌లో అలసిపోయి వచ్చినప్పుడు నాన్న నాకెంతో సపోర్ట్‌గా ఉండేవారు. అమ్మలా నన్ను చేరదీసేవారు. 'గూండా' షూటింగ్ సమయంలో ట్రైన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు నాన్న అక్కడే ఉన్నారు. షూట్ పూర్తికాగానే నాపై కోప్పడ్డారు. 'ఎందుకు ఇలాంటివి అన్నీ చేస్తుంటావ్' అని కేకలు వేశారు. మరేం ఫర్వాలేదని నేను నచ్చజెప్పినప్పటికీ.. 'రేపు నీకొక కొడుకు పుట్టి.. వాడు ఇలాంటివి చేస్తుంటే నా భయం ఏమిటో నీకు తెలుస్తుంది' అనేవారు. 'మగధీర' షూట్‌లో గుర్రంపై నుంచి చరణ్ పడిపోయాడు అని విన్నప్పుడు.. ఆ రోజుల్లో నాన్న నా విషయంలో ఏవిధంగా ఫీలయ్యారో మొదటిసారి నాకు చరణ్ విషయంలో అలాంటి కంగారు వచ్చింది. ఆ సినిమా చిత్రీకరణ సమయంలో పీటర్ హెయిన్స్ ఒక స్టంట్ చేస్తూ కిందపడిపోతే ఏడెనిమిది నెలల పాటు ఆస్పత్రిలోనే ఉన్నాడు. చరణ్‌కు ఏమవుతుందోనని నేనెంతో భయపడ్డాను. తన సినీ జీవితంలో ఎందరో హీరోయిన్ల కారణంగా తన పాత్రలకు ప్రతిభ వచ్చిందన్నారు. వారికి తాను కృతజ్ఞుడనని, వారికి ప్రత్యేకంగా విమెన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.



## హోలీరోజే తొలి చంద్రగ్రహణం

**● భారత్‌పై ప్రభావం లేదంటున్న పండితులు**



**తిరుమల,మార్చి8():** ఈ ఏడాది తొలి చందగ్రహణం హోలీ రోజు ఏర్పడుతుంది. జ్యోతిష్యం ప్రకారం ఈ గ్రహణం ప్రభావం భారతదేశంపై ఏమాత్రం ఉండదని జ్యోతిష్యులు అంటున్నారు.. 2025లో తొలిసారి మార్చి14న హోలీ పండుగ రోజే సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుతుంది. భారత కాలమానం ప్రకారం ఈ చందగ్రహణం అనేది ఉదయం 9 గంటల 27 నిమిషాలకు ప్రారంభమై, ఉదయం 11 గంటల 56 నిమిషాలకు సంపూర్ణ చందగ్రహణం ఏర్పడుతుంది. మధ్యాహ్నం 3:29 వరకు ఈ గ్రహణం ఉంటుంది. అయితే చాలా మందిలో హోలీ పండుగ రోజే చందగ్రహణం ఏర్పడుతుండటంతో పండగ జరుపుకోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ, భారత దేశంపై ఈ చందగ్రహణ ప్రభావం ఉండదంటున్నారు పండితులు. గ్రహణం పగటి సమయంలో ఏర్పడుతుండటంతో, దీని ప్రభావం భారతదేశంపై ఏమాత్రం ఉండదంటున్నారు. ఇది ఎక్కువగా ఉత్తర అమెరికా, పశ్చిమ ఆఫ్రికాలో కనిపిస్తుంది. కనుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్చి 13న హోలికా దహనం, మార్చి 14న హోలీ పండుగను జరుపుకోవచ్చని సూచిస్తున్నారు. అంతే కాకుండా గ్రహణం ప్రభావం మన దేశంపై ఉండకపోవడం వలన మేషం నుంచి మీన రాశి వరకు ఏ రాశి వారైనా సరే.. వారిపై ఎలాంటి ప్రభావం ఉండని కొందరు పండితులు చెబుతున్నారు.

## ఎపి విభజన చట్టం మేరకు సీట్లు పెంచాల్సిందే

**● పదేళ్లయినా నేటికీ అమలు కాని నియోజకవర్గాల పెంపు**

**● డీలిమిటేషన్‌తో న్యాయం జరుగుతుందా అన్న అనుమానం**

**న్యూఢిల్లీ,మార్చి8:** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి.ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి




డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజ కవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం, 09 మార్చి 2025



# నేడు న్యూజిలాండ్, భారత్ జట్ల మధ్య ఫైనల్







● చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైన భారత్ ● టీమిండియాకు 37 ఏళ్ల రికార్డు బ్రేక్ ఛాన్స్ ● న్యూజిలాండ్ పై ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్న టీమిండియా ● అద్భుతమైన ఫామ్ లో భారత కీలక ఆటగాళ్లు ● విజయాలతో స్వారీ చేస్తున్న ఇండియా ● ఛాంపియన్స్ ట్రోఫీలో రుసగా మూడోసారి ఫైనల్‌లోకి అడుగు

నేడు దుబాయ్‌లో జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో అజేయ భారత్ బలమైన న్యూజిలాండ్‌తో తలపడనుంది. 8 జట్లు పాల్గొనే ఈ మెగా ఈవెంట్ దాదాపు 8 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత కొత్త విజేతను పొందనుంది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాకిస్తాన్ చేతిలో ఓడిపోయిన భారత్ వరుసగా రెండోసారి టైటిల్ గెలవలేకపోయింది. ఇదిలా ఉండగా, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్‌కు చేరుకోవడం భారత్ వరుసగా మూడోసారి, ఈ ఘనత సాధించిన తొలి జట్టుగా ఇది నిలిచింది. రోహిత్ శర్మ, అతని బృందం ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించగలిగితే, టీం ఇండియా చరిత్ర సృష్టిస్తుంది. భారత్ వర్సెస్ న్యూజిలాండ్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ ఇరుజట్ల మునుపటి మ్యాచ్‌లో భారత్ 44 పరుగుల తేడాతో గెలిచింది. వరుసగా 3 విజయాలతో గ్రూప్ ఏలో అగ్రస్థానంలో నిలిచింది. సెమీఫైనల్లో వన్డే ప్రపంచ ఛాంపియన్ ఆస్ట్రేలియాను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి భారత్ టైటిల్ మ్యాచ్‌కు చేరుకుంది. మరోవైపు, న్యూజిలాండ్ కరాచీలో డిఫెండింగ్ ఛాంపియన్ ఆతిథ్య పాకిస్థాన్‌పై విజయంతో తన ప్రచారాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత, వారు వరుసగా బంగ్లాదేశ్ విజయం, భారత జట్టుపై ఓటమిని ఎదుర్కొంది. సెమీ-ఫైనల్స్‌లో, బ్లాక్‌క్యాప్స్ దక్షిణాఫ్రికాను 50 పరుగుల తేడాతో ఓడించి, భారత్‌తో జరిగే టోర్నమెంట్ ఫైనల్‌కు చేరుకుంది.టోర్నమెంట్ విజేత కోసం ప్రపంచం ఎదురు చూస్తోంది. ఐసీసీ నాకౌట్ దశల్లో రెండు జట్ల మధ్య గత రికార్డులు న్యూజిలాండ్‌కు అన్ని ఫార్మాట్లలో స్పష్టమైన ఆధిక్యాన్ని ఇస్తున్నాయి. ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌లలో భారత్ వర్సెస్ న్యూజిలాండ్ రికార్డును మనం పరిశీలిస్తే, నాలుగు సార్లు తలపడ్డాయి. ఇందులో బ్లాక్‌క్యాప్స్ మెన్ ఇన్ బ్లూపై 3-1 ఆధిక్యంలో నిలిచింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్, 2019, 2023 ప్రపంచ కప్ సెమీ-ఫైనల్స్, 2021 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఉన్నాయి. భారత జట్టు సాధించిన ఏకైక విజయం ఇటీవలి మ్యాచ్ అయిన 2023 ప్రపంచ కప్ సెమీ-ఫైనల్‌లో వచ్చింది.2000 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో క్రిస్ కైర్న్స్ చేసిన మ్యాచ్ విన్నింగ్ సెంచరీతో 265 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే మ్యాచ్‌లో భారత్‌ను ఓడించడం ద్వారా న్యూజిలాండ్ తొలి ఐసీసీ టైటిల్‌ను గెలుచుకుంది. 2021లో చరిత్రను పునరావృతం చేసింది. ఫైనల్‌లో భారతదేశాన్ని ఓడించి, రెండవ ట్రోఫీని గెలుచుకుంది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన 119 వన్డే మ్యాచ్‌లలో భారత్ 61 మ్యాచ్‌లలో విజయం సాధించగా, న్యూజిలాండ్ 50 మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఒక వన్డే మ్యాచ్ టై కాగా, 7 మ్యాచ్‌లు ఫలితం లేకుండా ముగిశాయి.రాబోయే టైటిల్ పోరులో న్యూజిలాండ్‌ను ఓడించిన వెంటనే భారత జట్టు చారిత్రాత్మక ఘనతను సాధిస్తుంది. నిజానికి, ఇది భారతదేశానికి మూడవ ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ అవుతుంది. ఈ ఐసీసీ ఈవెంట్‌ను మూడుసార్లు గెలుచుకున్న ప్రపంచంలోనే తొలి జట్టుగా అవతరిస్తుంది. మొదటిసారిగా, భారత జట్టు 2002లో శ్రీలంకతో కలిసి ఉమ్మడి విజేతగా ప్రకటించారు. ఆ తర్వాత, ఎంఎస్ ధోని కెప్టెన్సీలో, భారత జట్టు 2013 లో ట్రోఫీని అందుకుంది. ఇప్పటివరకు టోర్నమెంట్‌లో అత్యంత విజయవంతమైన జట్లు ఆస్ట్రేలియా, భారత్. ఇవి చెరో రెండు టైటిళ్లను గెలుచుకున్నాయి. 1988లో షార్జా కప్ ఫైనల్లో రవిశాస్త్రి నేతృత్వంలోని టీమిండియా 42 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ను ఓడించింది. ఆ తరువాత 2000లో సచిన్, గంగూలీ బ్యాటింగ్ లో అద్భుతంగా రాణించినా కివీస్ చేతిలో ఓటమి తప్పలేదు. 2005లో ముక్కోణపు వన్డే సిరీస్ లోనూ అదే సీన్ రిపీట్ అయింది. ఫైనల్లో కివీస్ చేతిలో భారత్‌కు ఓటమి తప్పలేదు. ఆపై చివరగా 2021 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్లో భారత్ ను ఓడించి కివీస్ టైటిల్ ఎగరేసుకుపోయింది. ఈసారి ఎలాగైనా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో కివీస్ పై విజయం సాధించి మూడున్నర దశాబ్దాల రికార్డును బ్రేక్ చేయాలని ఉవ్విళ్లూరుతోంది. విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, శుభమన్ గిల్ అద్భుతమైన ఫామ్ లో ఉండటం.. బౌలింగ్ లో షమీ, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి వికెట్ల వేట కొనసాగిస్తూ ఫైనల్ ఓటములకు కివీస్ మీద భారత్ ప్రతీకారం తీర్చుకునే ఛాన్స్ ఉంది. అక్షర్ పటేల్, రాహుల్ అవసరమైన పరుగులు చేస్తున్నారు. ఫైనల్లో రోహిత్ కనుక 20 ఓవర్ల వరకు నిలబడితే భారత్‌కు తిరుగుండదు. కాగా పిచ్ స్వభావం కాస్త క్రిటికల్ కావడంతో టాస్ కీలకం కావచ్చు. మ్యాచ్ గడిచే కొద్దీ పిచ్ తీరు మారుతుంటుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఫైనల్ మ్యాచ్ కావడంతో ఛాన్స్ తీసుకునే పరిస్థితి లేదు. అందుకే జట్టులో మార్పులు అవసరమని క్రీడా నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటి వరకూ ఎక్కువ మంది స్పిన్నర్లతో ఆడినట్టు ఈసారి ఆడకపోవచ్చు. మరో పేసర్ కమ్ ఆల్‌రౌండర్ అవసరముంది. అందుకే కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం ఇవ్వాలని చాలామంది అభిప్రాయపడుతున్నారు. రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, మొహమ్మద్ షమితో బౌలింగ్ విభాగం సిద్ధం కావచ్చు. ఇక బ్యాటింగ్ ఆర్డర్ అలానే ఉండే అవకాశముంది. శుభమన్ గిల్ వరుసగా విఫమౌతుండటం కాస్త ఆందోళన కల్గిస్తోంది. అయితే ఒకసారి ఫామ్‌లో వస్తే అతనికి తిరుగుండదు. అందుకే ఫైనల్‌కు మరో అవకాశం ఇవ్వవచ్చు. ఇక రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ ఎప్పటిలానే అదే ఆర్డర్ కొనసాగిస్తారు. మిడిల్ ఆర్డర్‌లో కేఎల్ రాహుల్, అక్షట్ పటేల్ ఉండనే ఉంటారు. అంటే కేవలం బౌలింగ్ విభాగంలో ఒక్క మార్పు తప్ప మిగిలింది యధాతథంగా ఉండవచ్చు. అయితే దుబాయ్ పిచ్ స్పిన్ కు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో.. ఫైనల్ లో స్పిన్నర్లే కీలక పాత్ర పోషించే అవకాశముంది. స్పిన్నర్ల విషయంలో భారత్ కు దీటుగా ఉంది న్యూజిలాండ్. కాబట్టి రెండు జట్ల స్పిన్నర్ల మధ్య హెూరాహెూరీ పోటీ ఖాయమనేలా కనిపిస్తోంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో నలుగురు స్పిన్నర్లలో బరిలోకి దిగింది టీమిండియా. అనువజ్ఞుడైన ఆల్ రౌండర్ జడేజా, క్రాఫ్టీ ఫింగర్ స్పిన్నర్ అక్షర్ పటేల్, మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, లైఫ్ట్ ఆర్మ్ వ్రిస్ట్ స్పిన్నర్ కుల్‌దీప్‌తో బలంగా ఉంది. ఇప్పటివరకు జరిగిన మ్యాచులన్నింటిలోనూ ప్రత్యర్థి జట్టు బ్యాటర్లను గట్టిగానే కట్టడి చేశారు మన స్పిన్నర్లు. అందుకే ఫైనల్ కోసం స్పిన్నే ప్రధాన అస్త్రంగా భారత జట్టు సిద్ధమైంది. రైట్ హ్యాండ్ బ్యాటర్లపై అక్షర్ పటేలా, రవీంద్ర జడేజా ఎక్కువ ప్రభావం చూపించారు. అక్షర్ విషయానికొస్తే 4 మ్యాచ్‌ల్లో 4.51 ఎకానమీతో 5 వికెట్లు దక్కించుకున్నాడు. పవర్ ప్లేలో తన లెఫ్ట్ హ్యాండ్ స్పిన్ తో బాగా ఎఫెక్ట్ చూపించాడు. జడేజా విషయానికొస్తే మధ్య ఓవర్లలో అద్భుతంగా రాణించాడు. ముఖ్యంగా సెమీఫైనల్ లో చాలా బాగా ఆడాడు. అతడు 4 మ్యాచ్‌ల్లో 4.78 ఎకానమీతో 4 వికెట్లు పడగొట్టాడు. లెగ్‌స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి.. తన మిస్టరీ స్పిన్‌తో రెండు మ్యాచ్‌ల్లో 4.55 ఎకానమీతో ఏడు వికెట్లు తీశాడు. గ్రూప్ దశలో కేవలం 42 పరుగులకే 5 వికెట్లు తీసి చెలరేగాడు. కాబట్టి ఇతడిని ఫైనల్ లో ఎదుర్కోవడం కివీస్ కు కష్టమే. చైనామన్ స్పిన్నర్ కుల్‌దీప్ తప్ప ఇతర స్పిన్నర్లు అంతా ఓవర్‌కు ఐదులోపే పరుగులివ్వడం మంచి విశేషం.కుల్‌దీప్ 4 మ్యాచ్‌ల్లో 5.01 ఎకానమీతో 5 వికెట్లు తీశాడు. ఆఖరి ఓవర్లలో అతడు మంచిగా రాణించాడు. ఈ టోర్నీలోని ఆఖరి పది ఓవర్లలో ఎక్కువగా సేపు బౌలింగ్ చేసిన భారత స్పిన్నర్ అతడే కావడం విశేషం. 10.3 ఓవర్లలో 5.52 ఎకానమీ రేట్‌తో 4 వికెట్లు పడగొట్టాడు.

# ఢిల్లీపై గుజరాత్ ఘన విజయం

డబ్ల్యూపీఎల్-3లో గుజరాత్‌కు అదిరే విజయం. ఒత్తిడిలోనూ నిలిచిన ఆ జట్టు జోరు మీదున్న ఢిల్లీని 5 వికెట్ల తేడాతో ఓడించింది. శుక్రవారం మొదట ఢిల్లీ 5 వికెట్లకు 177 పరుగులు చేసింది. కెప్టెన్ మెగ్ లానింగ్ (92) సత్తా చాటింది. షెఫాలి వర్మ (40బీ 27 బంతుల్లో 3x4, 3x6) కూడా రాణించింది. మేఘన సింగ్ (3/35), డాటిన్ (2/37) ప్రత్యర్థికి కళ్లెం వేశారు. ఛేదనలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' హర్లీన్ డియోల్ (70)మెరుపులతో లక్ష్యాన్ని గుజరాత్ 19.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి అందుకుంది. డాటిన్ (24) కీలక ఇన్నింగ్స్ ఆడింది.ఛేదనలో గుజరాత్‌కు ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. ఓపెనర్ హేమలత (1)ను శిఖాపాండే ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే పెవిలియన్ చేర్చింది. ఈ స్థితిలో హర్లీన్ డియోల్, బెత్ మూనీ (44) నిలిచారు. సమయోచితంగా ఆడిన ఈ జోడీ గుజరాత్ ఇన్నింగ్స్‌ను కుదుటపరిచింది. దీంతో పవర్‌ప్లే ఆఖరికి గుజరాత్ 38/1తో నిలిచింది.సమీకరణం (72 బంతుల్లో 126 పరుగులు) క్లిష్టంగా మారడంతో తొమ్మిదో ఓవర్లో మూనీ రెండు.. హర్లీన్ ఒక ఫోర్ కొట్టడంతో స్కోరు బోర్డులో కదలిక వచ్చింది. అయితే సాధించాల్సి రన్‌రేట్ మాత్రం అదుపులోకి రాలేదు. దీంతో మిన్ను మణి బౌలింగ్‌లో ఓ షాట్ కొట్టబోయి బెత్ మూనీ పెవిలియన్ చేరడంతో గుజరాత్ కష్టాలు ఇంకా పెరిగాయి. కానీ ఆష్లీ గార్డ్‌నర్ (22), హర్లీన్ దూకుడుగా ఆడి మళ్లీ జట్టును రేసులో నిలిపారు. గార్డ్‌నర్ ఔటయ్యాక వచ్చిన డాటిన్ మరింత చెలరేగింది.చివరి మూడు ఓవర్లలో 32 పరుగులు అవసరమైన స్థితిలో జొనాసెన్ వేసిన 18వ ఓవర్లో డాటిన్ రెండు ఫోర్లు, సిక్స్ బాదడంతో మ్యాచ్ గుజరాత్ చేతిలోకి వచ్చింది. అదే ఓవర్ చివరి రెండు బంతులకు డాటిన్, లిచ్‌ఫీల్డ్ (0) ఔటైనా, కష్వీ (9 నాటౌట్)తో కలిసి హర్లీన్ గుజరాత్‌ను విజయ తీరాలకు చేర్చింది.లానింగ్ మెరుపులు : అంతకుముందు ఢిల్లీ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ మెగ్ లానింగ్ ఆటే హైలైట్. షెఫాలి వర్మతో కలిసి లానింగ్.. ఢిల్లీకి మెరుపు ఆరంభాన్ని ఇచ్చింది. తొలి ఓవర్లో మూడు ఫోర్లతో లానింగ్ మొదలు పెట్టగా, రెండో ఓవర్లో షెఫాలి రెండు ఫోర్లు, సిక్స్ బాది స్కోరు పెంచింది. 8 ఓవర్లకు 75/0తో ఢిల్లీ భారీ స్కోరుకు బాటలు వేసుకుంది. షెఫాలిని ఔట్ చేసిన మేఘన గుజరాత్‌కు బ్రేక్ ఇచ్చింది. దీంతో 83 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అయితే 108/1తో బలంగానే ఉన్న ఢిల్లీ తర్వాత తడబడింది. జెస్ జొనాసెన్ (9), జెమీమా రోడ్రిగ్స్ (4), అనాబెల్ సదర్లాండ్ (14) నిలువలేకపోయారు. కానీ ఆఖరిదాకా జోరు కొనసాగించిన లానింగ్, ఢిల్లీకి మెరుగైన స్కోరు అందించింది. సెంచరీ చేసేలా కనిపించిన ఆమె.. ఇన్నింగ్స్‌లో మరో బంతి మిగిలుండగా ఔట్ అయింది.




# విరాట్ కోహ్లీకి గాయం

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ మ్యాచ్ కు రంగం సిద్ధమైంది. ఈ ఫైనల్ లో భారత్ - న్యూజిలాండ్ తలపడున్నాయి. ఈ పోరులో టీమిండియా స్టార్స్ కోహ్లీ, రోహిత్ అదిరే ప్రదర్శన చేయాలని భారత క్రికెట్ అభిమానులంతా బలంగా ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో క్రికెట్ ఫ్యాన్స్ ను టెన్షన్ లో పడేసే బిగ్ న్యూస్ ఒకటి బయటకు వచ్చింది.భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి గాయమైనట్లు తెలిసింది. ఫైనల్ మ్యాచ్ కోసం విరాట్ ప్రాక్టీస్ చేస్తుండగా.. నెట్ బౌలర్ వేసిన బంతి తగిలి గాయం అయిందట. ఆ బౌలర్ సంధించిన బంతి నేరుగా విరాట్ కోహ్లీ మోకాలికి తాకినట్లు సమాచారం అందుతోంది. దీంతో వెంటనే విరాట్ కు ప్రైమరీ ట్రీట్మెంట్ ఇచ్చి బ్యాండేజీ వేశారు. ప్రస్తుతం ఈ విషయం గురించి ఇంగ్లీష్ మీడియాలో జోరుగా వార్తలు వస్తున్నాయి.అయితే విరాట్ కోహ్లీ నడవగలిగే పరిస్థితిలోనే ఉన్నాడని క్రికెట్ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. ఫైనల్ మ్యాచ్ లో ఎటువంటి ఇబ్బంది లేకుండానే కోహ్లీ ఆడతాడని అంటున్నారు. అయినప్పటికీ విరాట్ కోహ్లీకి గాయం అయిందనే విషయం తెలియగానే అభిమానులంతా కాస్త ఆందోళన చెందుతున్నారు. విరాట్ త్వరగా కోలుకుని ఫైనల్ మ్యాచ్ ఆడాలని, అద్భుత ప్రదర్శన చేసి భారత జట్టును విజయతీరాలకు తీసుకెళ్లాలని ప్రార్థనలు చేస్తున్నారు. కాగా, ఫైనల్ మ్యాచ్ ను జియో హాట్ స్టార్ లో ఫ్రీగానే చూడొచ్చు. లేదంటే స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ 18 ఛానల్స్ లోనూ వీక్షించొచ్చు.



# ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ కోసం కివీస్ వ్యూహాలు

● స్పిన్ మ్యాజిక్‌తో భారత్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం

ఈ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత స్పిన్నర్లు ఎలా అయితే సత్తా చాటుతున్నారో కివీస్ స్పిన్నర్లు కూడా అలాంటి ప్రదర్శనే చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ఈ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లోనూ కివీస్.. స్పిన్ మ్యాజిక్ తో భారత్ ను దెబ్బ కొట్టాలని చూస్తోంది. దీంతో తుది పోరు... ఇరు జట్ల స్పిన్నర్ల మధ్య పోరులా మారింది. మార్చి 9న దుబాయ్ వేదికగా ఈ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ జరగనున్న నేపథ్యంలో.. ఈ ట్రోఫీలో కివీస్ స్పిన్నర్ల ప్రదర్శన ఎలా ఉంది, ఎలాంటి గణాంకాలు నమోదు చేశారు, గ్రూప్ మ్యాచ్‌లో కివీస్ స్పిన్నర్లను ఎదుర్కోవడంలో భారత్ జట్టు గెలిచినప్పటికీ.. ఒత్తిడిని బానే ఎదుర్కోంది. పైగా స్పిన్నర్ల అదిరే ప్రదర్శనతోనే రీసెంట్ గా భారత్ వేదికగా జరిగిన టెస్టు సిరీస్‌ను న్యూజిలాండ్ 3-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. అందుకే కివీస్ స్పిన్నర్లను ఈ ఫైనల్ మ్యాచ్ లో తేలిగ్గా తీసుకోలేం. వారిలో ఏక్ దమ్ ఫస్ట్ క్లాస్ స్పిన్నర్లు ఉన్నారు. ఫిలిప్స్, శాంట్నర్, బ్రాస్‌వెల్, ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర వంటి వారు ఉన్నారు. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో ఫిలిప్స్ మినహా మిగతా కివీస్ స్పిన్నర్లు అయితే ఓవర్‌కు ఐదులోపే పరుగులివ్వడం విశేషం. శాంట్నర్ కేవలం 4.85 ఎకానమీ రేట్‌తో 7 వికెట్లు తీశాడు. అతడు బంతిని విపరీతంగా తిప్పకపోయినప్పటికీ.. బ్యాటర్లను చుక్కలు చూపిస్తాడు. అతడు ఫైనల్ లో భారత్ కు పెద్ద సవాలే విసురుతాడని పలువురు అంచనా వేస్తున్నారు. రచిన్ తో కలిసి భారత బ్యాటర్లకు ఇబ్బందులు సృష్టిస్తాడని భావిస్తున్నారు.బ్రాస్‌వెల్ ఆఫ్‌స్పిన్‌తో అద్భుతంగా రాణిస్తున్నాడు. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ పాకిస్తాన్ పిచ్‌లపై మెరుగ్గా రాణించాడు. ప్రస్తుత టోర్నీలో ఇప్పటి వరకు 4.43 ఎకానమీతో 6 వికెట్లు తీశాడు. వరుస సెంచరీలు బాదుతోన్న ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర 4.63 ఎకానమీతో 2 వికెట్లు పడగొట్టాడు. ఇక ఫిలిప్స్ 7.14 ఎకానమీతో 2 వికెట్లు పడగొట్టాడు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# ఆ విషయంలో ఆలియాభట్ చాలా బెటర్



సినిమా ఎలా ఉన్నా.. సక్సెస్ అని చెప్పుకునే రోజులు లేవిప్పుడు. సినిమా ఫలితాన్ని నటీనటులు ఓపెన్‌గానే చెప్పేస్తున్నారు. రిలీజ్ అయిన వెంటనే వాళ్లకి రిజల్ట్ తెలిసినా బిజినెస్ పరంగా ఏవో లావాదేవీలు ఉంటాయి కాబట్టి అప్పటికైతే సైలెంట్‌గా ఉంటున్నారు. కానీ తర్వాత తర్వాత మాత్రం ఓపెన్ అయిపోతున్నారు... జిగ్రాలో ఆలియా అద్భుతంగా నటించారు. తను ఆల్ఫా లేడీ అంటూ ఈ మధ్య ఆలియా భట్‌ని తెగ పొగిడేశారు సమంత. నటన పరంగా సమంత మాత్రమే కాదు.. చాలా మంది కాంప్లిమెంట్లు ఇచ్చేశారు ఆలియాకు. కానీ, సినిమా రిజల్ట్ అనుకున్నట్టే వచ్చిందా అంటే నో.. దీని గురించి రీసెంట్‌గా మాట్లాడారు ఆలియా. జిగ్రా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని చెప్పారు ఆలియా. దర్శకుడు వాసన్ బాలా ఎంతో కష్టపడి తీసినా, ఫలితం వేరేగా వచ్చింది.. అలాగని నిరాశపడిపోయి కూర్చోలేం కదా.. అన్నది ఆలియా చెబుతున్న మాట. అంతే కాదు.. తనకు నటనంటే ఇష్టమని, సినిమా అంటే ప్రాణమని.. అందుకే జయాపజయాలకు అతీతంగా సినిమాలు నిర్మిస్తున్నాననీ అంటున్నారు ఆల్ఫా లేడీ. ప్రస్తుతం ఆల్ఫాలో నటిస్తున్నారు ఆలియా. జయాపజయాలు ఆమెను ఏమాత్రం ప్రభావితం చేయవట. హిట్ వచ్చిందని ఖుషీ అవ్వడం, ఫ్లాప్ వచ్చిందని కుంగిపోవడం తనకు తెలియదంటారు ఈ లేడీ. ఓటమి ఎదురైనప్పుడు బాధ కచ్చితంగా ఉంటుందని, అయితే దాన్నుంచి చాలా త్వరగా బయటపడతాననీ, ఎవరైనా సరే దీన్ని ప్రాక్టీస్ చేయాలని సలహా ఇస్తున్నారు మిసెస్ రణ్‌బీర్ కపూర్ గతంతో పోలిస్తే ఇప్పుడు కాస్త స్పీడు తగ్గించారు ఆలియా. వేగంగా వెళ్లి ఫ్లాప్‌లు తెచ్చుకోవడం కన్నా, ఆచి తూచి అడుగులు వేసి మంచి సినిమాలు చేయాలని ఇలా ప్లాన్ చేసుకున్నారా? అనే టాక్ బాలీవుడ్‌లో బాగానే వినిపిస్తోంది.



# ఫుల్‌టైమ్ టాలీవుడ్‌కి కేటాయిస్తున్న జాన్వీకపూర్

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా ఫ్యాన్స్ తలచుకుంటే ట్రెండింగ్‌కి కొదవా అన్నట్టుంది పరిస్థితి. నిన్నటి నుంచి ఏక్‌ధమ్ ట్రెండ్ అవుతూనే ఉన్నారు జాన్వీ కపూర్. ఇంతగా ట్రెండ్ కావడానికి బర్త్ డే సెలబ్రేషన్స్ మాత్రమే రీజనా.. అంటే.. అదేంటి గురూ అలా అంటున్నారు.. నెక్ట్స్ టాలీవుడ్‌ని ఏలేది ఆ అమ్మాయే అని అంటున్నారు ఫ్యాన్స్. చుట్టమల్లే చుట్టేసింది మన జాన్వీ కపూర్. మొన్న మొన్నటిదాకా బాలీవుడ్‌కే పరిమితమైనా.. ఏనాడూ ఆమెని పొరుగమ్మాయిలా చూడలేదు మనవాళ్లు. తెలుగు సినిమాలు చేసేయ్ అమ్మా అని బుజ్జగిస్తూనే ఉన్నారు. ఆ మాటలు విన్న శ్రీదేవి తనయ దేవరతో ఎంట్రీ ఇస్తే సినిమా బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకుంది. దేవరలో జాన్వీని చూసి మా తంగం అనుకున్నారంతా. దేవర సెకండ్ పార్టు కోసం ఆల్రెడీ 2026లో కాల్షీట్ కేటాయించేశారు ఈ బ్యూటీ. ఇప్పుడు మాత్రం రామ్‌చరణ్ సినిమా షూటింగ్‌తో యమా బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన జాన్వీ లుక్ అదిరిందంటున్నారు అభిమానులు. ఆర్సీ 16 షూట్ కంప్లీట్ కాగానే అల్లు అర్జున్ – అట్లీ సినిమా యూనిట్‌తో జాయిన్ అవుతారట శ్రీదేవి తనయ. ఐకాన్ స్టార్ పక్కన అద్భుతమైన రోల్ కుదిరిందంటూ హ్యాపీగా ఉన్నారట జాన్వీ. డ్యాన్సుల్లో బన్నీని ఈక్వెల్ చేయడానికి ఇప్పటి నుంచే కాసింత స్పెషల్‌గా శ్రద్ధ పెడుతున్నారట. తెలుగులో ఒకటికి మూడు సినిమాలు చేతిలో ఉన్నాయి జాన్వీకి. ముగ్గురు లీడింగ్ హీరోల మూవీస్‌లో చేస్తున్నారు. సో, అడపాదడపా బాలీవుడ్ మూవీస్ చేసినా, ఫుల్ టైమ్ తెలుగుకే అలాట్ చేసేయాలని ఫిక్స్ అయిపోయినట్టున్నారు సిల్వర్‌స్క్రీన్ తంగం.

# మీ అంచనాలను అందుకోలేనుకుంటే నా సినిమా చూడొద్దు : నాని



నా 16ఏళ్ల సినీ కెరీర్‌లో 'దయ చేసి ఈ సినిమా చూడండి' అని నేనెప్పుడూ అడిగింది లేదు. కానీ, ఈ చిత్ర విషయంలో ఆ మాట అడుగుతున్నా. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. ఇది మీ అంచనాలను అందుకోలేదు అనిపిస్తే రెండు నెలల్లో విడుద కానున్న నా 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు అని నాని అన్నారు. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్ర నటించిన చిత్రం 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. రామ్ జగదీశ్ తెరకెక్కించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. ఈ నెల 14న థియేటర్లలో విడుదల కానుంది. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ వేడుకలో ఈ చిత్ర ట్రైలర్‌ను నాని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి, నాగ్ అశ్విన్, ప్రశాంత్ వర్మ, శ్రీకాంత్ ఓదెల, శైలేశ్ కొలను, శౌర్యువ్ తదితరులు పాల్గొన్నారు. నాని మాట్లాడుతూ.. ఈ రోజుల్లో సినిమాల్లోకి దూరిపోయి.. అందులోని పాత్రలకు ఎమోషన్‌తో కనెక్ట్ అయిపోయి.. వాటితోపాటు నవ్వి, ఏడ్చి.. ఆ చిత్ర ప్రపంచం లోకి తీసుకెళ్లే కథలు బాగా తగ్గిపోయాయి. కానీ, అలాంటి అనుభూతిని 'కోర్ట్'తో నేను పొందగలిగా. ఇప్పుడా అనుభూతిని ప్రేక్షకులని పొందాలన్నది నా తాపత్రయం. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. అందుకే ఇంతగా బతిమలాడుతున్నా. సినిమా చూశాక ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే గర్వంతో బయటకు వస్తారు. ఇది మీ అంచనాల్ని అందుకోలేదు అనిపిస్తే మరో రెండు నెలల్లో విడుదల కానున్న 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు. ఇంతకంటే బలంగా నేనేమీ చెప్పలేను. ఎందుకంటే దీనికన్నా 10రెట్లు ఎక్కువగా 'హిట్ 3'పై ఖర్చు పెట్టా. ఈ నెల 14 వరకే 'ఈ సినిమా చూడమని అందరికీ చెప్తా. ఆ తర్వాత నుంచి మీరే ఆ మాట ప్రతి ఒక్కరికీ చెప్తారు" అన్నారు.

# జటాధరలో సోనాక్షి సిన్హా

తెలుగు సినిమాల్లో నటించేందుకు బాలీవుడ్ తారలు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రియాంకా చోప్రా, అలియాభట్, దీపికా పదుకొణె, జాన్వీకపూర్, అనన్యపాండే వంటి భామలు ఇప్పటికే తెలుగు సినిమాల్లో నటించి అలరించారు. ఇప్పుడు వీరి జాబితాలో సోనాక్షి సిన్హా చేరారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌లతో బీటౌన్‌లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు సోనాక్షి. ఇటీవల 'హీరామండి'తో అల రించిన ఆమె టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమయ్యారు. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న 'జటాధర' తో ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం పోస్టర్ విడుదల చేసింది. ప్రస్తుతం ఇది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్‌బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతి పొందుతారని సుధీర్‌బాబు తెలిపారు.



# పరిస్థితుల ప్రభావం అలా తప్పదు

## విడాకులపై స్పందించిన నిహారిక

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల కూతురు నిహారిక గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు యాంకర్‌గా ఇండస్ట్రీకి వచ్చి ఆ తర్వాత హీరోయిన్‌గా పలు సినిమాలు చేసింది.అయితే నిహారికకి ఒక్క సినిమా కూడా మంచి హిట్ అందించలేకపోయింది. ఇక నటిగా మంచి గుర్తింపు రావడం లేదని భావించిన నిహారిక నిర్మాతగా సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ మధ్య కమిటీ కుర్రాళ్లు అనే సినిమా చేయగా, ఈ మూవీ సూపర్ హిట్ అయింది. దీంతో ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు నిర్మాతగా మరి సినిమాలను కూడా నిర్మించాలని నిహారిక భావిస్తుంది. అయితే నిహారిక సినీ బ్యాక్‌గ్రౌండ్ లేని వ్యక్తి అయిన జొన్నలగడ్డ వెంకట చైతన్య అనే కుర్రాడిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరి పెళ్లి డెస్టినేషన్ వెడ్డింగ్ పద్ధతిలో చాలా అట్టహాసంగా జరిగింది. అయితే వీరి వైవాహిక జీవితం రెండేళ్లకే ముగిసిపోయిందని చెప్పాలి. పెళ్లైన రెండు సంవత్సరాలకి విడాకులు తీసుకుని ఎవరి దారులు వారు చూసుకున్నారు. విడాకుల ప్రకటన తర్వాత వీరి విడాకులకి కారణం ఏమై ఉంటుందా అని పలువురు పలు రకాల చర్చలు జరిపారు. అయితే



విడాకులు తీసుకున్న అనంతరం నిహారిక తిరిగి సినిమా ఇండస్ట్రీలో బిజీగా గడుపుతుంది. హీరోయిన్‌గా మంచి హిట్ కొట్టాలనే కసితో ఉంది. తాజాగా నిహారిక తన విడాకులపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. సెలబ్రిటీ హోదాతో సంబంధం లేకుండా, విడాకులు ఏ అమ్మాయికైన బాధాకరమైన అనుభవం అంటూ నిహారిక స్పష్టం చేసింది. పెళ్లి బంధంలోకి అడుగుపెట్టేటప్పుడు ఎవరు కూడా విడాకుల గురించి ఆలోచించరు. కొన్ని సార్లు కొన్ని పరిమాణాలు వేరుగా ఉండడం, పరిస్థితులు అదుపు తప్పడం వలన కష్టమైన నిర్ణయాలు తీసుకోవల్సి ఉంటుంది. జీవితంలో సవాళ్ల నుంచి చాలా నేర్చుకునేందుకు ఆస్కారం ఉందని నిహారిక పేర్కొంది. గతంలో చాలా సందర్భాల్లో విడాకుల గురించి స్పందించడానికి ఇష్టపడని నిహారిక ఇప్పుడు మాత్రం భిన్నంగా కామెంట్స్ చేసింది. ఇక నిహారిక వయస్సు 31 ఏళ్లు అని తెలుస్తుండగా, ఆమె త్వరలో రెండో పెళ్లి చేసుకునే అవకాశం ఉంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656